నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

మహబూబ్‌నగర్

ఆదివారం | అక్టోబర్ 06. 2024 | www.navatelangana.com

ఘనంగా మాజీ మంత్రి వెంకటస్వామి జయంతి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకట స్వామి జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించిన గడ్డం వెంకట స్వామి జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మోహన్ రావు లు ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా,పార్లమెంట్ సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన గడ్డం వెంకట స్వామి దళిత,బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం విశేష కృషి చేశారని అన్నారు.అంబేద్కర్ కళాశాల స్థాపించి విద్యారంగం లో కూడా డొనేషన్ లు లేకుండా పేద వర్గాల విద్యార్థులకు విద్యను అందించారని అన్నారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్(రెవెన్యూ) మోహన్ రావు, జిల్లా యువజన, క్రీడల అధికారి శ్రీనివాస్,డి.ఆర్.డి. ఓ నర్సింహులు,జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్,మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిని జరీనా,బి. సి.సంక్షేమ శాఖ అధికారిణి ఇందిర,డి.పి.ఆర్. ఓ శ్రీనివాస్,చేనేత,జౌళి శాఖ అధికారి బాబు,కలెక్టరేట్ ఏ. ఓ.శంకర్ తదితరులు పాల్గొన్నారు

అధికారిక కార్యక్రమంలో అధికారులే పాల్గొనాలి



నవతెలంగాణ- మహమ్మదాబాద్/గండీడ్

అధికారిక కార్యక్రమలలో అధికారులే పాల్గొనాలని అధికారులతో కలిసి స్థానిక నాయకులు మహాలక్ష్మి ప్రొసిడింగ్ ఎలా పంపిణీ చేస్తారని బీఆర్ఎస్ గండీడ్ మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్,మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి,గాదిర్యాల్ మాజీ సర్పంచ్ పెరికిటి వెంకటరామ్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఉమ్మడి గండీడ్ మండల బీఆర్ఎస్ నాయకులు ఏర్పాటు చేసిన,విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. అధికారిక కార్యక్రమాలలో అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొనాలి,కానీ ఉమ్మడి గండీడ్ మండలంలోని ఎలాంటి అధికార హెూదా లేకుండా అధికారులతో పాటు మహాలక్ష్మి ప్రొసీడింగ్ లు పంపిణీ చేస్తున్నారని విమర్శించారు. ప్రోటోకాల్ ప్రకారం ఒక ఎమ్మెల్యే స్థాయిలో నాయకుడు పాల్గొంటే ఆయన వెంబడి నాయకులు ఉండాలి,కానీ ఉమ్మడి గండిడ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తమకు ఇష్టం వచ్చినట్లు తామే ప్రజలకు మంచి చేస్తున్నట్లు వ్యవహరించడం సరైంది కాదన్నారు కార్యక్రమంలో మహమ్మదాబాద్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బిక్షపతి,రాజేశ్వర్,గోపాల్ రెడ్డి,అశోక్ రెడ్డి, జంగాల వెంకటయ్య, కోట్ల రాములు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయానికి పుస్తకాలందజేత

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్



మహబూబ్ నగర్ జిల్లా గ్రంథాలయానికి ప్రముఖ కవి, పాలమూరు సాహితి అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ దాదాపు ఐదువేలకు పైగా పుస్తకాలను ఉచితంగా అందజేశారు. శనివారం మెట్టుగడ్డలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ డాక్టర్ రియాజ్ సమక్షంలో జిల్లా గ్రంథా లయ సంస్థ కార్యదర్శి మనోజ్ కుమార్ ను కలిసి పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమ ంలో డిప్యూటీ లైబ్రేరియన్ శ్యాంసుందర్, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ భవనాలు నిర్మించాం అప్పుల పాలు అయ్యాం

నవతెలంగాణ- బాలానగర్

తెలంగాణ ప్రభుత్వం కే చంద్రశేఖర రావు ముఖ్యమంత్రి హయాంలో జిల్లాలు. మండలాలు. గ్రామపంచాయతీ భవనాలు నిర్మించాలని ప్రజా ప్రతినిధుల ఆదేశాలనుసారం అధికారుల ఒత్తిడితో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హయంలో 37 గ్రామపంచాయతీలలో ఐదు గ్రామపంచాయతీలలో భవనాలు నిర్మించారు. గ్రామాలలో పంచాయతీ భవనాలు నిర్మించాలని ఒక్కొక్క గ్రామ పంచాయతీ భవనానికి 22 లక్షల రూపాయలను నిధులు మంజూరు చేస్తున్నామని హామీ ఇవ్వడంతో సర్పంచులు కొంతమంది పంచాయతీ భవనాలను నిర్మించారు. తెలంగాణ రాష్ట్రంలోనే మహబూబ్నగర్ జిల్లా నగర్ మండల పరిధిలోని చెన్నంగుల గడ్డ తండా సర్పంచ్ రవి నాయక్ అప్పటి కలెక్టర వెంకట్రావు పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా నిధులు మంజూర్ చేస్తానని హామీ ఇవ్వడంతో హాగమేఘాలతో అధికారుల ఒత్తిడితో పంచాయతీ భవనాన్ని నిర్మించాను. ఇప్పటివరకు డబ్బులు రాకపోవడంతో అప్పుల పాలు అయినట్లు సర్పంచి తెలిపారు. బాలానగర్ మండల పరిధిలోని గౌతాపూర్. పెద్ద రేవెల్లి. చిన్న రేవెల్లి. పెద్దపల్లి.చెన్నంగుల గడ్డ తండా పంచాయతీ భవనాలు నిర్మించారు. ఇప్పటివరకు నిధులు రాకపోవడంతో సర్పంచులు అప్పుల పాలయ్యామని తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధులు విడుదల చేయాలని కోరారు.



దివిటి పల్లికి రహదారి ఏర్పాటు చేయాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్

నవతెలంగాణ మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



రైల్వే సమస్యలపై (పి.సిఓఎం)ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేటింగ్ మేనేజర్ నాగ్య నాయక్ సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్, మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్ మేనేజర్ ప్రశాంత్ కుమార్, నాగ్యనాయక్‌కు శనివారం సీఐటీయూ దీవిటీపల్లి డబల్ బెడ్రూంల పోరాట వేదిక ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ప్రధానంగా దివిటి పల్లి డబుల్ బెడ్రూంలో నుండి దివి టిపల్లి రైల్వే స్టేషన్ రావడానికి రహదారి కల్పించాలన్నారు అండర్ గ్రౌండ్ బ్రిడ్జి కింద నీళ్లు నిలవకుండా కాలువలు తీయించి మరమ్మత్తులు చేయించాలన్నారు. సీసీ రోడ్డు వేయించాలని, బ్రిడ్జి కింద లైట్లు వేయించాలన్నారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, దివిటీ పల్లి డబుల్ బెడ్‌రూమ్‌ల అభివృద్ధి పోరాట వేదిక కార్యదర్శి కడియాల మోహన్ ,నాయకులు బాలచందర్ ,ఆనందు రాములు, రఘు ఉన్నారు.

ఆదర్శ కమ్యూనిస్టు ఎన్ఎస్ లక్ష్మీదేవమ్మ

- లక్ష్మీదేవమ్మ యాదిలో ..
- నాటికీ నేటికీ ఏనాటికైనా ఆదర్శం
- నేడు వనపర్తిలో సంస్మరణ సభ

లక్ష్మీదేవమ్మతో నాకు పార్టీ అనుబంధం



సీపీఐ(ఎం) అనుబంధంతో పాటుగా సోదరబంధం కూడా బలమైనది. 1980 నుండి 1990 దశకంలో ఆమెతో పాటు నేను జిల్లా పార్టీ కమిటి సభ్యులుగా కొనసాగాను. నేను కొల్లాపూర్ అచ్చంపేట వనపర్తి ప్రాంతాలలో యువజన , రైతు సంఘాల బాద్యునిగా పార్టీ నాయకత్వ బాద్యత లోనూ.. కొనసాగాను. లక్ష్మీదేవమ్మ జిల్లా మహిళా సంఘం కార్యదర్శిగా చాల చురుకైన పాత్ర నిర్వహించారు. ప్రజల పట్ల ముఖ్యంగా మహిళల పట్ల ఆమెకు ఉన్న అబ్యాజమైన ప్రేమనురాగాలు గోప్ప ఆదరణలు మాకు స్ఫూర్తి దాయకం.

నాగిరెడ్డి సీనియర్ సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు

లక్ష్మీదేవమ్మ జీవితం ఆదర్శం



లక్ష్మీదేవమ్మ జీవితం ఆదర్శం. మహిళలను కూడగట్టడం వారి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేసేలా చైతన్యం పరిచేవారు.లక్ష్మీదేవమ్మ. చెప్పే మాటలకు ఆచరణకు నిలువెత్తే నిదర్శనం. వనపర్తి మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న సమయంలో సీపీఐ(ఎం) అభ్యర్థిగా ఈశ్వర్ నిలబడ్డారు. ఈశ్వర్ వనపర్తి లో పోటి చేసిన సందర్భంగా ఎన్నికల ప్రచారంలో లక్ష్మీదేవమ్మ పరిచయం అయ్యింది. ఆమెతో పాటు నేను ఈశ్వర్ గెలుపు కోసం 15 రోజులు పనిచేశాము. మహిళలను కూడగట్టడం, చిన్న చిన్న సభలు ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించేవారు.కరువుకు నిలయంగా మారిన పాలమూరులో 1986 నుండి 1989 వరకు తాగునీటి సమస్య, బయంకరమైన ఆకలి చావులు జరిగాయి.సీపీఐ(ఎం) సారధ్యంలో 84 అంబలి కేంద్రాలు ఏర్పాటు చేసింది. వలసలు ఆకలి చావులు తాగునీటి సమస్యలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని నడిపాము. పెబ్బేర్ మండలం గుమ్మడం గ్రామంలో ఆకలితో ఓ మహిళ చనిపోవడం పట్ల సీపీఐ(ఎం) ఆకలి చావులకు వ్యతిరేకంగా పెద్దఎత్తున ఆందోళన చేశాం.

కిల్లె గోపాల్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

ఆదర్శ కమ్యూనిస్టు ఎన్ఎస్ లక్ష్మీదేవమ్మ

ఆదర్శ కమ్యూనిస్టు ఎన్ఎస్ లక్ష్మీదేవమ్మ మానవతామూర్తి.1992లో నావివాహం వనపర్తి పట్టణం రాయిగడ్డ కాగితాల వరలక్ష్మితో జరిగింది.1992లో నేను పార్టీ పూర్తి కాలం కార్యకర్తగా వచ్చాను. నాటినుంచి ఎన్.ఎస్. లక్ష్మీదేవమ్మ పరిచయం. లక్ష్మీదేవమ్మ పుట్టిన గడ్డ వనపర్తి పట్టణం రాయి గడ్డ. కావడంతో మా జీవిత భాగస్వామి కాగితాల వరలక్ష్మితో చాలా ఆత్మాభిమానంతో సొంత అత్తమ్మ లాగా ఉండేది. శారీస్ తెచ్చి ఇచ్చేది .ఉద్యమ అవసరాల కోసం వనపర్తికి వచ్చినప్పుడు మాతోపాటు మా చిన్న ఇంట్లో మా భార్య, పిల్లలతో కలిసి చాపపై బస చేసేది. చిన్న పెద్ద తేడా లేదు. అందరితో కలుపుగోలుగా కలిసిమెలిసి ఉండేది. వనపర్తిలో సిఐటియు ఆఫీసు నిర్మాణం కోసం విరాళం అడగడానికి హైదరాబాదు ఆమె ఇంటికి వెళ్ళినప్పుడు ఆమె విరాళం ఇవ్వడమే కాక, మాతో పాటు వచ్చి కొందరితో విరాళం ఇప్పించింది. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేగా సీపీఐ(ఎం) అభ్యర్థి కొండి రాములు గెలుపు కోసం తుక్కుగూడలో లక్ష్మీదేవమ్మ గారితో పాటు నేను ఇంకొందరు టీం గా ఉండి ప్రచారం చేశారు.

పుట్ట ఆంజనేయులు,
సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు



వనపర్తి సంస్థానం. వారి నాన్న ఆర్థిక స్థోమత కల్గిన వారు. ఆమెను ఎంతో గరాబంగా పెంచారు. ఆడిందే ఆట పాడిందే పాటగా పెరిగింది. రాజాగారి బంగ్లాలో పొగడ పూల చెట్లు ఉండేవి. అక్కడ ఆడుతూ.. పాడుతూ బాల్యం సంతోషంగా గడిపింది. బాలికలతో కలిసి మంచి స్నేహబావంతో ఉండేవారు. ఆమె దగ్గరకు రావడానికి మిత్రులు బాగా ఇష్టపడేవారు. చదువుకోవడానికి మేడపైన మంచి అవకాశాలు ఉన్నాయని ఆమె దగ్గరకు వచ్చేవారు. అయినా ఏదో తరగతి బోర్డు పరీక్షలో ఆమె మొదటి శ్రేణిలో ఉత్తీర్ణత సాదించారు. వనపర్తి రాజు అబ్యుదయ వాది పట్టణ అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవల చిహ్నామే ఉన్నత పాఠశాల బవనం. బవనాన్ని మద్రాసు నుండి నైపుణ్యం కల్గిన వారిని పిలిచి నిర్మాణం చేశారని చెబుతారు. పాఠశాల అధ్యాపక బృందాన్ని గుంటూరు నుండి పిలిపించి విద్యబోదన చేయించారు. .ఆచార్యులుగా కె. వెంకటేశ్వర్‌రావును నియమించారు. ఆయన క్రమశిక్షణకు మారు పేరు. విద్యర్థులను క్రమశిక్షణతో ఉండమని చెప్పేవారు. ఆగస్టు 15, జనవరి 26 వచ్చిందంటే చాలు పండగ వాతావరణంలో సంతోషంగా గడిపేవారు. పాటలు పాడుతూ.. ప్రభాత్‌బేరితో ఊరంతా తిరిగేవారు. చదివింది ఉన్నత పాఠశాల అయినా.. కళాశాల అనుబూతి ఉండేది. మాకు విద్య బోదించే వారిని మరిచి పోలేమని చెప్పేది. ఒక రోజు ఆమె నిశ్చితార్థం ఉందని పాఠశాలకు పోరాదని ఆమె తండ్రి ఒకరితో చీటీ పంపారు. ఆమెను పాఠశాలకు వెల్లరాదని చెప్పడంతో ఆమె ఖంగుతిన్నారు. ఉన్నత చదువులు చదివిస్తానని చెప్పి ఇంతలోనే ఇలా నాన్న మాట మార్చడంతో ఆమె ఖంగుతిన్నది. మహబూబ్‌నగర్ నుండి సంబంధం వచ్చింది. పెండ్లీ కొడుకు బీఏ చదివాడని చెప్పడంతో తనను బీఏ చదివిస్తాన్న మాట మరిచాడని ఆమె ఏడ్చినంత పని చేసింది. ప్రజల కోసం పనిచేసే వారితో పెళ్లి అంటే కొంత ఊరట కల్గింది. పెళ్లి తర్వాత చదివిస్తామన్న కండీషన్‌తో ఆమె పెళ్లికి ఆమె ఒప్పుకున్నారు. శ్రీహరి అన్ని ద్వారాలలో నన్ను వెతికి నిరాషపడ్డారని తెలిసింది.ఆతర్వాత పెళ్లికి ఒప్పుకున్నారు. పెళ్లికి ముందు ఆయన గోవా విముక్తి పోరుకు వెల్లారు. ఆతర్వాత పెళ్లి అయ్యింది. పెళ్లికి ముందు ఒక రోజు ట్యాంకుబండ్ దగ్గర ఒక బెంచి మీద కూర్చున్నారు. ఐద్వాలో పనిచేస్తూ... చైతన్యం కోసం కృషి చేశారు. మోటూరు హన్మంతురావు అనుమతితో జిల్లాలో పనిచేయడం మొదలు పెట్టారు. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో సభ్యురాలిగా పనిచేశారు. సీహెచ్ రాజేశ్వరరావు ప్రధాన కార్యదర్శిగా ఉన్న సమయంలో సభ్యత్వం తీసుకున్నారు. శ్రీహరి పార్టీ పట్టణ అభివృద్ధి కోసం కృషి చేశారు. ఒకసారి ప్రజాశక్తికి విరాళంగా జిల్లానుండి అజ్ఞాత సోదరి వెయ్యి రూపాయలు పంపారు.ఆమె చెప్పే మాటలు ఆచరణతో ఉండేవి. సమ సమాజం కోసం చేస్తున్న పోరాటంలో మనం ఉద్యమాలు చేయడమే ఆమెకు మనమిచ్చిన నిజమైన నివాళి అని సీపీఐ(ఎం) నాయకులు తెలిపారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

మహిళల సమస్యల పై అనేక పోరాటాలు చేశారు



ఎన్ఎస్ లక్ష్మీ దేవమ్మ సీపీఐ(ఎం) ఉమ్మడి జిల్లా నాయకు రాలుగా మహబూబ్ నగర్ జిల్లాలో 1986-87 సంవత్సరంలో భయంకరమైన కరువు ఏర్పడిం దన్నారు. ఆకలి చావులు సంభవించి నాయన్నారు.సీపీఐ(ఎం) సారధ్యంలో 84 అంబలి కేంద్రాలు ఏర్పాటు చేసింది.

గుమ్మడం గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆకలి చావుల కుటుంబాలను సందర్శించి ఆరోజున్న టీడీపీ ప్రభుత్వం ఎన్ టి రామారావు ముఖ్య మంత్రిని గుమ్మడం గ్రామానికి రప్పిం చారన్నారు. సీపీఐ(ఎం) చేపట్టిన పోరాటాల ఫలితం అన్నారు. జిల్లాలో అంబలి కేంద్రాలు దాతల దగ్గర నిధులు సేకరించి నిర్వహించిన దాంట్లో లక్ష్మీదేవమ్మ పాత్ర గొప్పదన్నారు. మహిళల సమస్యల పై అనేక పోరాటాలు నిర్వహించార న్నారు.

ఎం.డి జబ్బార్
సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి

లక్ష్మీదేవి అమ్మ అంటేనే మాకు అమ్మ

వనగంటి ఈశ్వర్ పురపాలక సంఘం ఎన్నికలలో చైర్మన్ గా పోటీ చేసినప్పుడు తెలుగుదేశంతో అవగాహన చేసుకుని పార్టీ పిలుపుమేరకు ప్రచార నిమిత్తం లక్ష్మీ దేవమ్మ వనపర్తి పట్టణానికి వచ్చారు. లక్ష్మీ దేవమ్మ తో అప్పుడే నాకు పరిచయం ఏర్పడింది. వనగంటి ఈశ్వర్ సతీమణి సత్యమ్మ, కర్నూలు జిల్లా పార్టీ నాయకుడు గఫూర్ భార్య నిర్మలమ్మ, రాంరెడ్డి భార్య లలితమ్మ చిలుక బాలస్వామి భార్య కృష్ణమ్మ విమలమ్మతో కలిసి బృందంగా ఏర్పడి పిట్ట గుర్తుకే మన ఓటు.. ఈశ్వర్ అన్నకే మన ఓటు అని ప్రచారం చేశారు. పెబ్బేరు మండలంలోని సూగూరు గుమ్మడం గ్రామాలలో కరువు కోరల్లో అల్లాడుతున్న అభాగ్యులకు అంబలి కేంద్రాలు పెట్టి వారి ఆకలి తీర్చే ప్రయత్నంలో పాలు పంచుకున్నాము. ఆ తర్వాత 1987 సంవత్సరం అనుకుంటాను వనపర్తి పట్టణంలోని మొదటిసారి మహిళా సంఘం మహాసభ నిర్వహించారు. ఆ మహాసభకు మహిళా సంఘం మణిపూస మోటూరు ఉదయం రావడం జరిగింది. అప్పటినుండి వనపర్తికి లక్ష్మీదేవి అమ్మ రావడం మాకు సంఘం ఆశయం కర్తవ్యాలు హక్కులు బాధ్యతలు సమాజం పట్ల అవగాహన సమ సమాజ స్థాపనలో మేము చేయాల్సిన కృషి పై పూస గుచ్చినట్లు చెప్పేవారు. వనపర్తికి వచ్చినప్పుడు మా ఇంటికి తరచుగా వచ్చేవారు మేము భగత్ సింగ్ నగర్ లో పార్టీ కార్యాలయానికి దగ్గరలో ఉన్నందుకు అమ్మతో అనుబంధం ఆప్యాయత అనురాగం అంచలంచలుగా అభిమానం పెరిగింది. వయసుతో సంబంధం లేకుండా అందరితో మమేకమయ్యేది. ఒకరోజు మీటింగ్ కు పోవాల్సి ఉండగా మీటింగ్కు ఆసన్నమైంది. వంట తయారు కాలేదు మా అమ్మ రొట్టెలు చేస్తే అందులోకి కూర లేకపోతే బెల్లం కలిపి అందులో కొన్ని నీళ్లు పోసుకుని కలిపి ముద్దలు కట్టి లడ్డు లాగా చేసి తాను తినుకుంటూ మా పిల్లలకు తినిపించేది. అంటే పరిస్థితులకు అనుగుణంగా నడుచుకోవడం ఆమెకు వెన్నతో పెట్టిన విద్య. వారు ఇప్పుడు మన మధ్య భౌతికంగా లేకపోయినా వారి జ్ఞాపకాలు, వారు నేర్పిన క్రమశిక్షణ సంఘం పట్ల సమాజం పట్ల వారికున్న అవగాహన, మాపై చెరగని ముద్ర వేశాయి. వారి ఆశయాలు ఆలోచనలు ఆకలింపు చేసుకొని ఆమె ఆశ్రయమైన సమ సమాజ స్థాపనకు సారశీల పోరాటాలు చేసి అవని అందు అంతరాలు లేని నవ సమాజ స్థాపనే వారికి మనమిచ్చే ఘనమైన నివాళి.

- లలితా భీమయ్య, కేతేపల్లి,

కురుమూర్తి జాతరకొచ్చే భక్తులకు ఇబ్బందులు కలిగించోద్దు : కలెక్టర్



నవతెలంగాణ మహబూబ్ నగర్

అక్టోబర్ 31 నుండి నవంబర్ 18 వరకు నిర్వహించనున్న కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులకు ఎటువంటి లోటు పాట్లు లేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా సమీకృత అధికారుల కార్యాలయంలో దేవరకద్ర ఎమ్మెల్యేతో కలిసి ఆమె అధికారులతో జాతరపై సమీక్ష చేశారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతం బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల కోసం వివిధ శాఖల అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని అందుకనుగుణంగా తగు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 31 న ప్రారంభమవుతాయని,బ్రహ్మోత్సవాలలో భాగంగా నవంబర్ 2 న స్వామివారి కల్యాణోత్సవం, నవంబర్ 6న అమ్మాపురం గ్రామం నందు కురుమూర్తి స్వామి వారి స్వర్ణ ఆభరణాలకు పూజా కార్యక్రమం,స్వామి వారికి స్వర్ణాభరాణం లతో అలంకారోత్సవం, నవంబర్ 8 న ఉద్దాల ఉత్సవం ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం తాగునీరు ,పారిశుధ్యం, టాయిలెట్లు, బందోబస్తు, రవాణా సౌకర్యాలు, వాహనాల పార్కింగ్ ఏర్పాటుకు ఆయా శాఖల అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. బందోబస్తులో భాగంగా జాతర నిర్వహించే ప్రదేశంలో ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరఫున ప్రథమ చికిత్సతో పాటు, అవసరమైన అంబులెన్స్ ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. ఆర్ అండ్ బి ద్వారా బారికేడింగ్ తో పాటు, రహదారులకు ప్యాచ్ వర్కులు,రిపేర్ చేయించాలని ఆదేశించారు. పంచాయతీ రాజ్ శాఖ రోడ్లు గుంతలు పూడ్చాలని, రిపేర్ లురోడ్ల వెంబడి జంగిల్ కటింగ్ చేయాలన్నారు. మిషన్ భగీరథ శాఖ ద్వారా తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మించాలని ,షవర్లు పెట్టాలని, భక్తులకు అసౌకర్యం లేకుండా తాగునీరు సరఫరా చేయాలన్నారు.పంచాయతీ శాఖ ద్వారా శానిటేషన్ కు ఎక్కువ మంది సిబ్బందిని ఏర్పాటు చేసి పారిశుధ్య సమస్య రాకుండా చూసుకోవాలని అన్నారు.అనంతరం దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లో సమ్మక్క సారలమ్మ జాతర తర్వాత కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు వస్తారని,ఆయా శాఖల అధికారులు సమన్వయంతో జాతర ను విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కోరారు.నవంబర్ 6 న అలంకార ఉత్సవం,నవంబర్ 8 న ఉద్దాల ఉత్సవం ప్రధాన ఘట్టాలని తెలిపారు..దేవరకద్ర నుండి కురుమూర్తి దేవాలయం కు వచ్చే దారిలో రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి వద్ద రెండు చోట్ల డైవర్షన్ చేసిన సర్వీస్ రోడ్లు బాగా లేవని రిపేర్ చేయాలని సూచించారు .అర్‌టి.సి.భక్తులకు ఉమ్మడి మహబూబ్ నగర్,హైద్రాబాద్ నుండి వచ్చే భక్తులకు బస్సు లు ఏర్పాటు చేయాలన్నారు.టాయిలెట్ లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అడిషనల్ ఎస్పీ రాములు, డీఆర్ఓ కెవీవీ రవికుమార్, కురుమూర్తి స్వామి దేవాలయం చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, ఈవో మదన్ రెడ్డి, జిల్లా అధికారులు, చిన్నచింతకుంట మండలం అధికారులు, తదితరులు హాజరయ్యారు.

కుంగిన రోడ్డులో ' గుంత '

- పూడ్చకపోతే పెద్ద ప్రమాదమే
- వాహనదారులు



నవతెలంగాణ- నవాబ్ పేట..

మండల పరిధిలోని కామారం నుండి పోమాల గ్రామానికి వెళ్ళే రోడ్డు మధ్యలో కుంగిపోయి ఉండడంతో వచ్చి పోయే వాహనదారులు భయభ్రాంతులకు గురవుతున్నారు.చూసి చూడనట్లు వెళితే ఆ గుంతలో పడి ప్రమాదం జరిగేటట్లు ఉందని వాహనదారులు అంటున్నారు.రాత్రి సమయంలో తెలియని వాహనదారులు చూడకుండా వెళ్లి ఆ గుంతలో పడి గాయాలు అవుతాయని వెంటనే సంబంధించిన అధికారులు చొరవ తీసుకుని ఆ గుంతను పూడ్చడానికి తగిన చర్యలు తీసుకోవాలని వచ్చి పోయే వాహనదారులు కోరుతున్నారు.

బాలానగర్ సర్వే నెంబర్ 118/పిలో అక్రమాలు నిజమే : ఎమ్మెల్యే

నవతెలంగాణ- జడ్చర్ల / బాలానగర్



జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 118/పి లో అక్రమాలు జరిగిన మాట వాస్తవమేనని, ఆ భూమిలో ఉన్న చెరువు కాల్వను పూడ్చి వేసి దాన్ని దారి మళ్లించడం, ఆ ప్రాంతంలో ఉన్న స్మశానాన్ని ధ్వంసం చేయడం నిజమేనని ఈ విషయంగా విచారణ చేసిన నలుగురు అధికారుల కమిటీ తేల్చిందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి శనివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటన ప్రకారం ఈ ఉదంతం పూర్వాపరాలిలా ఉన్నాయి. బాలానగర్ లోని సర్వే నెంబర్ 118/పి లో ఉన్న భూమిలో శ్రీ వారాహి ఇన్ఫ్రా అండ్ డెవలపర్స్ సంస్థ భారీ ఎత్తున మట్టిని బయటి ప్రాంతాల నుంచి తరలించి అక్కడున్న చెరువు కాల్వను పూడ్చి వేయడంతో పాటుగా, స్మశానాన్ని కూడా ధ్వంసం చేసిదంటూ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేసిన ఫిర్యాదుపై స్పందించిన జిల్లా కలెక్టర్ నలుగురు అధికారులతో ఒక విచారణ (ఫోర్ మెన్) కమిటీని నియమించింది. ఈ కమిటీలో మహబూబ్ నగర్ ఆర్డీఓ ఇ.నవీన్, ఇరిగేషన్ ఇఇ సీహెచ్ ఉదయ్ శంకర్, సర్వే లాండ్ రికార్డ్స్ ఏడి ఎస్.కృష్ణారావు, డీడీ మైన్స్ కే.నరసింహారెడ్డి తదితర అధికారులు ఉన్నారు. ఈ నలుగురు అధికారుల కమిటీ ఈ వ్యవహారాన్ని నిగ్గు తేల్చడానికి మండల అధికారులతో కలిసి గత మే నెలలో బాలానగర్ సర్వే నెంబర్ 118/పి ని సందర్శించి అక్కడి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించింది. అలాగే ఈ సర్వే నెంబర్ కు ఆనుకొని ఉన్న ఇతర సర్వే నెంబర్లకు చెందిన రైతులు, గ్రామస్తులను కూడా విచారించి వారి వాంగ్మూలాలను కూడా సేకరించింది. అధికారుల కమిటీ తన పరిశీలనలో తేలిన విషయాలను బట్టి అనిరుధ్ రెడ్డి సర్వే నెంబర్ 118/పి గురించి చేసిన ఆరోపణలు వాస్తవమేనని తేల్చింది. ఇటీవలే ఈ నలుగురు అధికారుల కమిటీ తన విచారణ నివేదికను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయికి సమర్పించిందని ఈ సందర్భంగా అనిరుధ్ రెడ్డి తెలిపారు. ఈ కమిటీ సమర్పించిన విచారణ నివేదిక ప్రకారంగా సర్వే నెంబర్ 118/పి లో బయటి ప్రాంతాల నుంచి భారీ ఎత్తున మట్టిని తీసుకొచ్చి పోసారని స్పష్టమైయిందని చెప్పారు. ఏకంగా 1 లక్షా 67 వేల 396 మెట్రిక్ టన్నుల మట్టిని అక్రమంగా బయటి ప్రాంతాల నుంచి అక్కడికి తీసుకొచ్చి పోసారని అధికారుల నివేదికలో తేల్చారని చెప్పారు.అలాగే 2.20 ఎకరాల విస్తీర్ణంలో అక్కడ ఒక స్మశానం ఉండగా దాన్ని కూడా వారాహి సంస్థ ధ్వంసం చేసిందని అధికారుల కమిటీ విచారణ నివేదికలో తేలిందన్నారు. వారాహి సంస్థ గురించి తాను గతంలో చేసిన ఆరోపణలన్నీ వాస్తవాలని ఈ నలుగురు అధికారుల కమిటీ తేల్చిందని అనిరుధ్ రెడ్డి వివరించారు.

అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలి:

అయితే ఈ వ్యవహారంలో తప్పు చేసిన అధికారులు అందరిపై కూడా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అనిరుధ్ రెడ్డి డిమాండ్ చేసారు. సర్వే నెంబర్ 118/పి మధ్యలో కాలువ పోతుందనే విషయం తెలిసి కూడా ముడా అధికారులు దీనికి పర్మిషన్ ఎలా ఇచ్చారని ఆయన పశ్నించారు. ధ్వంసం చేసిన స్మశాన భూమిని పరిరక్షించాలని కూడా అనిరుధ్ రెడ్డి డిమాండ్ చేశారు.

మైనార్టీ హక్కులను కాలరాస్తున్న మోడీ సర్కార్

- ఆల్ ఇండియా తంజీమే ఇన్సాఫ్ జాతీయ అధ్యక్షులు, మాజీ ఎంపీ అజిత్ పాషా.
- ముస్లిం మైనార్టీలపై మోడీ ప్రభుత్వ విద్వేష విధానాలు : ఓబేదుల్లా కొత్వాల్ తెలంగాణ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



వక్ఫ్ చట్టానికి సవరణ పేరుతో సమాధి చేయాలని మోడీ సర్కార్ పథకాలు వేస్తుందని, ఇది ఎంత మాత్రం సహించమని ఆల్ ఇండియా తంజీమే ఇన్సాఫ్ జాతీయ అధ్యక్షులు మాజీ ఎంపీ అజీజ్ పాషా హెచ్చరించారు.మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో రెండు రోజులపాటు జరిగే ఆలిండియా తంజీమే ఇన్సాఫ్ జాతీయ సమితి సమా వేశాలు శనివారం శుభం కన్వెన్షన్ హాల్లో ఘనంగా ప్రారంభం అయ్యాయి. జాతీయ సమావేశాల ప్రారంభోత్సవం సందర్భంగా వక్ఫ్ అమెండ్మెంట్ యాక్ట్ 2024 అనే అంశంపై జాతీయ స్థాయి సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ లో అజీజ్ పాషా మాట్లాడుతూ మైనార్టీ హక్కులను కాలరాసే విధంగా కేంద్ర సర్కార్ వ్యవహరించే తీరును ఆయన తప్పు పట్టారు. భారతదేశంలో రైల్వే రక్షణ శాఖ తర్వాత ఆస్తులున్నది వక్ఫ్ బోర్డుకేనని ఇది జీర్ణించుకోలేని మోడీ సర్కార్ మైనార్టీలను అణగదొక్కాలని చూసేందుకు కొత్త చట్టాన్ని తీసుకువస్తుందని ఆయన తెలిపారు. ఈ చట్టం విషయంలో లౌకిక, ప్రజాస్వామిక వాదులంతా కలిసికట్టుగా ప్రభుత్వంపై పోరాటం చేయాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. దేశంలో 14 శాతం ఉన్న మైనార్టీలకు 30% ఆస్తులు ఎందుకనే ఈర్ష తోనే ఈ చట్టానికి రూపకల్పన జరిగిందన్నారు. ప్రధాని మోడీ తప్పుడు విధానాలతో దేశంలో మతసామరస్యాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించడం దుర్మార్గమైన చర్యగా ఆయన అభివర్ణించారు. వక్ఫ్ఆస్తులకు పరిరక్షణకు దేశంలోని లౌకిక శక్తులు ఏకం కావాల్సిన తరుణం ఆసన్నమైందని ఆయన పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కోత్వాల్ మాట్లాడుతూ మైనార్టీల హక్కులను, ఆస్తులను హరించే విధంగా మోడీ సర్కార్ వ్యవహరిస్తుందని ఆయన దుయ్యబట్టారు. ఈ విషయమై ఇండియా కూటమి నేతలంతా సంఘటితం కావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. మిగతా రాజకీయ పక్షాలు సైతం ఈ విషయమై పునరాలోచన చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా తంజీమే ఇన్సాఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అయూబ్ అలీ ఖాన్,అలీగడ్ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ఇన్సాఫ్ జాతీయ గౌరవ అధ్యక్షులు అహ్మద్ షేర్వానీ సాబ్, ఇర్ఫాన్ అలం, ఇస్లామోద్దీన్,షేకిబుల్ రహమాన్, నవాబ్ సాబ్,నూరి నిసాన్,ఇన్సాఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎం. డి.ఫాయాజ్, రాష్ట్ర అధ్యక్షులు మునిర్ పటేల్,సిపిఐ జిల్లా కార్యదర్శి బృంగి బాలకిషన్ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి సురేష్,డి.రాము, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సి.రాజు శంకర్, సత్యనారాయణ రెడ్డి, చాంద్ భాషా,మున్నాభాజా లతో వివిధ రాష్ట్రాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం తనిఖీ



నవతెలంగాణ-వనపర్తి

పెద్దమందడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మద్దిగట్ల ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.శ్రీనివాసులు శనివారం తనికీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య కేంద్రంలోని రికార్డులు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వారం రోజుల్లో ఎన్సీడి పోర్టల్‌లో పెండింగ్ ఉన్న రీస్క్రీనింగ్, ఆభా కార్డు జనరేషన్ పెండింగ్ లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఏడు ప్యాకేజీలకు సంబంధించిన అన్ని రిజిస్టర్లు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట వీణ, ప్రవల్లిక ఎమ్ఎల్‌హెచ్‌పి శ్రీనివాస్‌కొండ, జిల్లా ఎన్సీడి ప్రోగ్రాం కోఆర్డినేటర్, పెద్దమందడి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర కమ్యూనిటీ హెల్త్ అధికారి భాస్కర్, సూపర్‌వైజర్ ఓంప్రకాష్ తదితరులు ఉన్నారు.

జిల్లాలో పోలీసు యాక్ట్ అమలు

• జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

నవతెలంగాణ- వనపర్తి

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు (అక్టోబరు 1 నుంచి 31 వరకు) 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని ఎస్పీ రావుల గిరిధర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది వనపర్తి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నిత్యవసరాల ధరలు తగ్గించాలి

• కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలపై ఈ నెల 15 నుంచి 20 వరకు ప్రచారోద్యమం

• సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్



సమావేశంలో మాట్లాడుతున్న ఎండీ జబ్బార్

నవతెలంగాణ- ఆత్మకూర్

పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరుకుల ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం అమరచింతలోని జీఎస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జమిలి ఎన్నికల పేరుతో ప్రజాస్వామ్యాన్ని కాలరాసే నిరంకుశ విధానాలని మానుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఎం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రచారోద్యమంలో భాగంగా ఈ నెల 15 నుంచి 20 వరకు జిల్లాలో ప్రచార ఉద్యమం నిర్వహించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. దేశంలో ప్రజలు పెరిగిన ధరలతో విలవిలలాడుతుంటే ప్రధాన మంత్రి మోడీ పాలన గాలికి వదిలేసి విదేశీ పర్యటనలు, విద్వేష ప్రసంగాలతో బిజీగా గడుపుతున్నారని విమర్శించారు. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు తగ్గిపోయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం డీజిల్, పెట్రోల్ రిటైల్ ధరలు తగ్గించడం లేదని, ఆయిల్ కంపెనీలు కోట్ల రూపాయల లాభాలు దండుకునేలాగా కేంద్ర ప్రభుత్వం కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నదన్నారు. డీజిల్, పెట్రోల్ ధరల వలన కూరగాయలు, ఆహారధాన్యాలు, ఇతర నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి పండుగ రోజుల్లో కూడా ప్రజలు పస్తులు ఉండాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై భారాలు వేయడం దారుణమన్నారు. ప్రజా వ్యతిరేక బీజేపీ విధానాలను సీపీఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిదని, నిరుద్యోగం, పేదరికం తీవ్రంగా పెరిగిపోతున్నాయని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకి కట్టబెట్టే విధానాలను మోడీ ప్రభుత్వం అమలు చేస్తుందని, ఇది అత్యంత దుర్మార్గమన్నారు. జమిలి ఎన్నికల పేరుతో ప్రజల ప్రజాస్వామిక హక్కులను, రాష్ట్రాల హక్కులను హరించి, నిరంకుశ విధానాలను దేశంపై రుద్దాలని, ప్రజాస్వామ్యాన్ని, ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీయాలని బీజేపీ ప్రయత్నిస్తున్నదని, దీన్ని ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ అన్ని శాఖలు ప్రచార సభలు, సమావేశాలు నిర్వహించాలని, పార్టీ సభ్యులు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ ప్రచార ఉద్యమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఆదివారం వనపర్తిలోని కల్యాణ సాయి ఫంక్షన్ హాల్‌లో సీపీఎం ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకురారాలు లక్ష్మీదేవమ్మ సంస్మరణ సభ నిర్వహించనున్నామని దీనికి ముఖ్య వ్యక్తులుగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎంపీ మధు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ, టీ.సాగర్ హాజరవుతారన్నారు. నవంబర్ 9,10 తేదీల్లో సీపీఎం జిల్లా మూడో మహాసభలు వీపనగండ్ల మండలంలో నిర్వహించనున్నట్లు జబ్బార్ తెలిపారు. మహాసభ మొదటి రోజు భారీ ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ మహాసభలకు జిల్లాలోని పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఎస్ గోపి, జిల్లా నాయకులు బి. వెంకటేష్, ఆర్ఎన్.రమేష్. ఎస్.అజయ్ తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి వెంకటస్వామి

• జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే మేఘారెడ్డి, కలెక్టర్ సురభి



వెంకటస్వామి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

నవతెలంగాణ-వనపర్తి

దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి ఎంతో కృషి చేశారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో గడ్డం వెంకటస్వామి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి చిత్ర పటానికి కలెక్టర్, ఎమ్మెల్యే అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యుడిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ఆయన జయంతి వేడుకలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణ తరగతులు



చేతిపంపుల మరమ్మతుల గురించి వివరిస్తున్న శిక్షకుడు

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న తాగునీటి సరఫరా సహాయకుల శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. చివరి రోజు చేతిపంపులు పనిచేయకపోవడం, రిపేరు ఏర్పడినప్పుడు ఎలా మరమ్మతులు చేయాలనే అంశంపై ప్రయోగాత్మకంగా వివరించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి బోర్లను పరిశీలించాలని సూచించారు. శిక్షణ అనంతరం ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారులు, ఆత్మకూరు, అమరచింత మండలాలకు చెందిన తాగునీటి సరఫరా సహాయకులు పాల్గొన్నారు.

పారితోషికం లేకుండా అదనపు పనులు చేయలేం

• సీఐటీయూ ఆధ్వర్యంలో వైద్యాధికారికి ఆశాల వినతి



పిహెచ్‌సీ వైద్యుడికి వినతి పత్రం ఇస్తున్న ఆశా వర్కర్స్

నవతెలంగాణ-పాన్‌గల్

పారితోషికం లేని అదనపు పనులను తాము చేయలేమంటూ శనివారం సీఐటీయూ జిల్లా కమిటి పిలుపు మేరకు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు శనివారం పాన్‌గల్ పీహెచ్‌సీలో డాక్టర్ చంద్రశేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకురాలు ఆది కవిత, ప్రమీల, కాటమోని కవిత మాట్లాడుతూ ఆశా వర్కర్లతో బీపీ, షుగర్ టెస్టు చేయించాలని ఆశాడే సందర్భంగా మెడికల్ అధికారులు ఆదేశాలు జారీ చేశారన్నారు. రాష్ట్రంలో ఎక్కడలేని పనులు మన జిల్లాలో చేయించడం సరైనది కాదన్నారు. పనిభారాన్ని తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఎన్‌సిలను పెంచాలని ఒత్తిడిని తగ్గించాలని ఆశా వర్కర్స్‌లపై అధికారుల వేధింపులు ఆపాలన్నారు. ఆలాగే తమ సమస్యల పరిష్కారం కోసం సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాకు ఆశ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూనాయకులు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

హోమియోపతి క్లినిక్ ప్రారంభం

నవతెలంగాణ -ఆత్మకూర్

తెలంగాణ హోమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ హృషికేష్ దివాన్జీ ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలో ఏర్పాటు చేసిన మహాలక్ష్మీ హోమియోపతి క్లినిక్‌ను శనివారం ప్రముఖ న్యాయవాది బి.అశోక్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులను హోమియోపతి వైద్యంతో నయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పెద్దలు, సీనియర్ న్యాయవాదులు తిప్పారెడ్డి, మొగిలి గంగాధర్ గౌడ్, దివాన్జీ ప్రభాకర్ రావు, నర్సింగరావు, శ్రీనివాసరావు, సూరంపల్లి గోపాల్ శెట్టి, వల్లభదాస్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ ఉపాధి చూపండి

• తాసీల్దార్‌కు డీజే ఆపరేటర్ల వినతి



నవతెలంగాణ- ఆత్మకూర్

తమకు ఉపాధి చూపాలంటూ శనివారం ఆత్మకూరు మండల డీజే అసోసియేషన్ ఆధ్వర్యంలో తాసీల్దార్ షేక్‌చాంద్‌పాషాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం డీజేలను నిషేధించిందని కావున డీజే ఆపరేటర్లకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహేష్ ,అరుణ్, సురేష్, శ్యామ్ పాల్గొన్నారు.

అధికారులు ప్రభుత్వ వారదులుగా పని చేయాలి

• ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

• జిల్లా పరిషత్ ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ- వనపర్తి

అధికారులు ప్రభుత్వానికి ప్రజలకు వారదులుగా పనిచేయాలని, ప్రభుత్వ పథకాలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం జిల్లా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో, ఎంపీఓలతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ప్రత్యేకంగా రాయితీ గ్యాస్ సిలిండర్ల వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించి ప్రతి ఒక్కరికి రాయితీ అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. గృహజ్యోతి పథకం కింద చేపట్టిన జీరో కరెంట్ బిల్లును సైతం ప్రతి ఒక్క వినియోగదారునికి ఉపయోగపడేలా మండల స్థాయిలోని ఎంపీడీవోలందరు దృష్టారించి లబ్ధిదారులకు రాయితీ అందేలా చూడాలని లన్నారు. పంచాయతీరాజ్, జిల్లా పరిషత్‌ల ఆధ్వర్యంలో చేపట్టిన పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఈఈ మల్లయ్య, డీఈ బండారి శ్రీనివాస్‌లను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలు అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు, ఎంపీఓలు పంచాయతీరాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భగీరథ నీరే సురక్షితం

మిషన్ భగీరథ ద్వారా సరఫరా అయ్యే తాగు నీరు ే ఆరోగ్య దయకమని ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం వనపర్తి మండల పరిషత్ కార్యాలయంలో మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ మంచినీటి సహాయకుల నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమంలో చేతిపంపుల నిర్వహణ, బోరు మోటర్ల మరమ్మతులు, జాగ్రత్తలు, పైపులైన్ల పరిశుభ్రత అంశాలపై సహాయకులకు మిషన్ భగీరథ అధికారులు నాలుగు రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఇందులో మినరల్ వాటర్ బాటిల్, మన ఇంటిలోని, తాగునీరు, మిషన్ భగీరథ నీరు, బోరు బావినీరుకు ఉన్న వ్యత్యాసాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు పరిశోధనాత్మకంగా వివరించేందుకు ఈ శిక్షణ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ శిక్షణలో పాల్గొన్న గ్రామ మంచినీటి సహాయకులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలల్లోని మహాలక్ష్మి పథకంలోని రాయితీ సిలిండర్లకు సంబంధించిన పత్రాలను మహిళలకు అందజేశారు. ఈ కార్యక్ర మంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ మహేష్, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, మండలాధ్యక్షుడు రవికిరణ్, ఈఈ మేఘారెడ్డి, డీఈ హరీష్, ఎంపీడీవో, అధికారులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణాదేవిగా అమ్మవారు



నవతెలంగాణ- పెబ్బేరు

దేవీ శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా పెబ్బేరు పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో నెలకొల్పిన దుర్గాదేవి శనివారం అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో సమస్యలను పరిష్కరించండి



ఎమ్మెల్యే మేఘారెడ్డికి వినతి పత్రం ఇస్తున్న పాఠశాల సిబ్బంది

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు పట్టణ సమీపంలోని ఆదర్శ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ శనివారం ప్రిన్సిపాల్ టీ.నరేష్ కుమార్ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణం కోసం పాఠశాల ఆవరణలోని మట్టిని తవ్వడంతో పాఠశాల మైదానం గుంతగా మారిందన్నారు. దీంతో వర్షాకాలంలో పాఠశాల ప్రాంగణంలో వర్షం నీరు నిలిచి చెరువుగా మారుతుందని దీంతో విద్యార్థులు, సిబ్బంది రాకపోకలకు, విద్యార్థులు ఆడుకోవడానికి తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు. అదేవిధంగా ఆదర్శపాఠశాల వద్ద జాతీయ రహదారిపై యూటర్న్ లేకపోవడంతో విద్యార్థులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. అందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ యూటర్న్ విషయంపై జాతీయ రహదారి సీఈఓతో మాట్లాడుతానని, పాఠశాలకు వెళ్లడానికి మట్టి రోడ్డును వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గంగాధర్, బుచ్చయ్య, ఫకీరయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అంకూరులో న్యాయవిజ్ఞాన సదస్సు



సదస్సులో మాట్లాడుతున్న డిఫెన్స్ కౌన్సిల్ ఉత్తరయ్య

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి మండల పరిధిలోని అంకూరు గ్రామంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జిల్లా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లీగల్ అండ్ డిఫెన్స్ కౌన్సిల్ జి.ఉత్తరయ్య మాట్లాడుతూ వినియోగదారుల చట్టాలు, తూనికలు కొలతల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పలు సూచనలు చేశారు. ప్రతి వస్తువును కొనేటప్పుడు ఆ వస్తువు రేటు, ఎక్స్పైరీ డేట్, నాణ్యత, ఎంఆర్పీ రేటును తప్పక పరిశీలించాలన్నారు. అక్కడ ముద్రించిన రేటు కన్నా ఎక్కువ అమౌంట్ అడిగితే టోల్ ఫ్రీ నెంబర్ గానీ, సంబంధిత అధికారులు గానీ సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. డిఫెన్స్ కౌన్సిల్ శ్రీదేవి మాట్లాడుతూ సైబర్ క్రైమ్స్ రోజురోజుకూ మితిమీరి పోవడంతో అమాయక ప్రజలు కష్టపడి దాచుకున్న సొమ్మును పోగొట్టుకుంటున్నారన్నారు. అపరి చితులకు, వారి ఫోన్లకు ఎలాంటి ఓటీపీలు, ఆధా ర్ నెంబర్లు, అకౌంట్ నెంబరు, మీ పేర్లు, చిరునామా లాంటివి తెలియ పరచకూడ దన్నారు. నేటి యువత ఆన్లై న్ గేమ్స్‌కు బానిసలై తల్లిదండ్రుల వద్ద డబ్బులను అడిగి తీసుకుని ఇటువంటి దురలవాట్లకు పాల్పడి పోగొట్టుకుంటున్నారన్నారు. ఆన్లైన్ షాపింగ్ రోజు రోజుకూ ఎక్కువ అవుతున్న కారణంగా వారి అడ్రస్ ఆసరా చేసుకుని సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలు వాహనాలు నడపరాదని, ట్రిబుల్ రైడింగ్ చేయరాదని, హెల్మెట్ ధరించాలని, లైసెన్స్ లేకుం డా వాహనాలు నడపరాదని తెలిపారు. వనపర్తి రూరల్ ఏఎస్ఐ బాలయ్య మాట్లాడుతూ గ్రామాలలో యువత డ్రగ్స్‌కు బానిసలై, తాగుడుకు దురాలవాట్లకు పాల్పడుతూ వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ కవిత, గ్రామ పెద్దలు, లోకదాలత్ సిబ్బంది, ఆశా వర్కర్స్, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో పాల్గొన్న గ్రామస్తులు

మెప్మా రిసోర్స్ పర్సన్స్ జిల్లా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ- వనపర్తి

తెలంగాణ మెప్మా రిసోర్స్ పర్సన్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) వనపర్తి జిల్లా కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరిగిన ఆర్పీల జిల్లా సదస్సులో కమిటీని ఎన్నుకున్నట్లు యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు పుట్ట ఆంజనేయులు తెలిపారు. కమిటీ జిల్లా గౌరవ అధ్యక్షుడిగా పుట్ట ఆంజనేయులు, అధ్యక్షుడిగా జి. సరస్వతి, ఉపాధ్యక్షులుగా టి.గోపమ్మ, శ్రీలక్ష్మి, వేణుగోపాల్, యాస్మిన్ కాతూన్, డి.కురుమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పి.లావణ్య, సహాయ కార్యదర్శులుగా మంజుల , బషీరాబేగం, జలజ, సంగీత, ప్రమీల, భారతి, కోశాధికారిగా ఖాజా, కమిటీ సభ్యులుగా జయ, కాతూన్, రాజేశ్వరి, నరేష్‌లను ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆర్పీల సమస్యల పరిష్కారం, 6 నెలల బకాయి వేతనాల మంజూరు, వేతనాలు పెంపు కోసం, పనిభారం తగ్గించేందుకు, రాజకీయ వేధింపులు ఆపేందుకు ఉద్యమిస్తామని తెలిపారు.

కాలువలో పడి వృద్ధుడి మృతి

నవతెలంగాణ-ఆత్మకూరు

ప్రమాదవశాత్తు కాలువలో పడి వృద్ధుడు మృతి చెందాడు. ఎస్సై సురేష్ వివరాల ప్రకారం అమరచింత పట్టణానికి చెందిన ఎరుకలి బాలస్వామి (65) రెండు రోజుల నుంచి కనిపంచడం లేదని కుటుంబ సభ్యులు వెతుకుతున్నారు. శనివారం పట్టణ సమీపంలోని కాలువలోబ వృద్ధుడి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. కాలువలో స్నానం చేయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి కాలువలో పడి ఉంటాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని చెలిమిళ్లకు చెందిన మున్సిపల్ సిబ్బంది శంకర్ శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ, వైస్ చైర్మన్ కర్రేస్వామి, కమిషనర్ ఆదిశేషు, మండల కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శంకర్ భౌతిక కాయానికి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రభుత్వపరంగా వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మృతుడి కుటుంబానికి పురపాలక కార్యాలయం తరపున రూ. 10వేల నగదును చైర్ పర్సన్ కరుణశ్రీ అందజేశారు.

ఘనంగా బతుకమ్మ సంబురాలు

• ఆట పాటలతో అలరించిన విద్యార్థినులు



బతుకమ్మలతో వస్తున్న విద్యారినులు

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తీరొక్కపూలతో బతుకమ్మలను పేర్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ పాటలకు అనుకూలంగా నృత్యాలు చేసి అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం.భాగ్యవర్ధన్ రెడ్డి, అధ్యాపకులు విశ్వేశ్వర్, జమ్మన్న, రాఘవేంద్రరావు, శేఖర్, వీణ, లలితమ్మ , కురుమూర్తి, చైతన్య, రాణి, పావని, రాఘవేందర్, సతీష్‌కుమార్, అనిత, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మలకు పూజలు చేస్తున్న అధ్యాపకులు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
3
ఆదివారం | అక్టోబర్ 06, 2024 | www.navatelangana.com



రికార్డు అసిస్టెంట్‌ని సస్పెండ్ చేయాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలో ఉన్న గర్ల్స్ జూనియర్ కళాశాలలో విద్యార్థులు పట్ల అసభ్య కరంగా ప్రవర్తించిన రికార్డ్ అసిస్టెంట్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వి.రాజేష్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠాలు చెప్పడానికి వచ్చిన పంతులే ఈ విధంగా ప్రవర్తించడం సరైనదికాదన్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించిఅతన్ని తక్షణమే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయే రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని ఉధృతం చేస్తామన్నారు. అలాగే ఇలాంటి సంఘటనలు కళాశాలలో మరల పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కార్తీక్, శివ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల నాయకుడు 'కాక'

- మున్సిపల్ చైర్ పర్సన్ కల్పన



నవతెలంగాణ-కందనూలు

దేశం మెచ్చిన బడుగు బలహీన వర్గాల నాయకుడు కాక (వెంకటస్వామి) అని మున్సిపల్ చైర్ పర్సన్ కల్పన అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పుర పాలక సంఘ కార్యాలయంలో మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి చిత్రపటానికి మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్ నరేష్ బాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ దేశంలోని పీడిత ప్రజలకు ఆయన చేసిన సేవలు అద్వితీయమన్నారు. పీడిత, బాధిత ప్రజలు ఉంటే వారికి అండగా అక్కడ గడ్డం వెంకటస్వామి(కాక) ఉండేవారన్నారు. తెలంగాణలోని పేద ప్రజల గుండెల్లో కాక నేటికీ సజీవంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అబ్దుల్ సలాం, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఐమ్యాక్స్ లైట్లు ప్రారంభం



నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రానికి ఐమాక్స్ లైట్లు కావాలని మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావుని కోడేరు మండల కాంగ్రెస్ నాయకులు అడిగారు. ఈ విషయంపై స్పందించిన మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావు, మంత్రి జూపల్లి కృష్ణారావు మండల కేంద్రానికి ఒక్కోటి ఆరు లైట్లతో కూడిన రెండు ఐమాక్స్ లైట్లు మంజూరు చేశారు. ఒకటి ఎస్సీ కాలనీ, రెండవది బీసీ కాలనీలో ఏర్పాటు చేసి ఆ లైట్లను శనివారం మండల నాయకులు మాజీ కో-ఆప్షన్ సభ్యులు షేక్అబ్దుల్ కరీం, నాయకులతో కలిసి ప్రారంభించారు.

పెంచిన కల్లు ధరను తగ్గించాలి

నవతెలంగాణ-బల్మూరు

మండల కేంద్రం బల్మూరులో మందు కలిపిన నీళ్ల కల్లు అమ్ముతు ఇష్టాను సారంగా ధరలను పెంచుతున్నారని, వెంటనే కల్లు విక్రయదారులు ధరను తగ్గించాలని గ్రామ యువకులు గణేష్ కుమార్, పాండు, బాల చంద్రయ్య ఒక ప్రకటనలో ఎక్సైజ్ అధికారులను డిమాండ్ చేశారు. ఏజెన్సీ గ్రామమైన మండల కేంద్రంలో కల్లు విక్రయాలకు ఎలాంటి అనుమతులు లేకున్నా విక్రయదారులు తమ ఇష్టానుసారంగా సిహెచ్ కలిపి కల్లు తయారు చేస్తున్నారని, దీంతో ప్రజల ఆరోగ్యాలు పాడవుతున్నాయని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. మందు కలిపి కల్లు అమ్ముతుండడంతో గతంలో గ్రామానికి చెందిన ఇద్దరు ముగ్గురు వ్యక్తులు చనిపోయారని వారికి నామమాత్రంగా పరిహారం చెల్లించి విక్రయదారులు చేతులు దులుపుతున్నారని ప్రకటనలో ఆరోపించారు. సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా కల్లు విక్రయదారుల వద్ద మామూలు తీసుకుంటూ వారికి సహకరిస్తున్నారని ఇది ఎంతవరకు న్యాయమని అందులో ప్రశ్నించారు. నీళ్లల్లో మందు తెల్లని పౌడర్ కలిపి కల్లును తయారు చేసి ప్రజల ప్రాణాలతో ఆరోగ్యాలతో కల్లు విక్రయదారులు ఆటలాడుతున్నారని, పది రూపాయలుగా ఉన్న ఒక సీసా కల్లు ధరను ఏకంగా ఐదు రూపాయలు పెంచి మొత్తం 15 రూపాయలకు సీసా కల్లు చొప్పున అమ్ముతున్నారని, సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే జిల్లాస్థాయి అధికారులకు కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండలం, అంకిరావుపల్లి సమీపంలో ప్రధాన రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొల్లాపూర్ తహసిల్దార్ కార్యాలయం పనిమీద చుక్కాయిపల్లి గ్రామానికి చెందిన వీఆర్ఏ మహేష్(32) కొల్లాపూర్ పట్టణానికి చెందిన డ్రైవర్ బిజ్జ దశరథం నాగర్‌కర్నూల్ నుంచి తిరిగి కొల్లాపూర్ వస్తుండగా అంకిరావుపల్లి సమీపంలో కారు టైరు పగిలి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ బిజ్జ దశరథం అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాల పాలైన వీఆర్ఏ మహేష్‌ను నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఎల్ఆర్ఎస్ ల్యాండ్‌ను రెగ్యులరైజేషన్ చేసుకోవాలి

- మండల పంచాయతీ ఆఫీసర్ బ్రహ్మాచారి



తాడూరు : ఎల్ఆర్ఎస్ ల్యాండ్ రెగ్యులేషన్ స్కీమ్‌లో గతంలో దరఖాస్తు చేసుకున్న వారి ప్లాట్లను మండల పంచాయతీ ఆఫీసర్ బ్రహ్మాచారి శనివారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్‌కు అప్లై చేసుకున్న ప్లాట్‌ను మండల పరిధిలోని గతంలో ఎల్ఆర్ఎస్‌కు అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరు వెంటనే గ్రామపంచాయతీ కార్యదర్శికి మీ ప్లాట్లకు సంబంధించిన డాక్యుమెంట్ వివరాలు సమర్పించాలన్నారు. దాని ఆధారంగా యాప్‌లో వారి పేరు ఉన్న వివరాలను పంచాయతీ కార్యదర్శి అప్లోడ్ చేయాలని కార్యదర్శులకు సూచించారు.గ్రామస్తులుగ్రామపంచాయతీ దగ్గర దరఖాస్తు చేసుకోవాలన్నారు.

'వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలి'

వంగూరు : మండలంలోని ఉప్పల్ పహడ్‌లోని అంగన్వాడీ కేంద్రంలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించినట్లు సిహెచ్ఓ సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలు, చిన్నపిల్లలు వ్యాధి నిరోధక టీకాలు తప్పకుండా వేయించారని కోరారు. వారంలో ప్రతి బుధవారం, శనివారం తప్పకుండా గర్భిణీలు, చిన్నపిల్లలపై పర్యవేక్షణ తప్పకుండా ఉంటుందని డాక్టర్ శృతి తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ పద్మ, ఏఎన్ఎం లక్ష్మీ, దేవమ్మ, ఆశా కార్యకర్త ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.



అమరగిరి ప్రాంతాన్ని పరిశీలించిన ఇన్వెస్టర్స్



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

తెలంగాణ రాష్ట్ర పర్యాటక అధికారులు, ఇన్వెస్టర్స్‌తో కలిసి అమరగిరిలో బోటింగ్ పర్యటన నిర్వహిస్తూ ప్రాంతాలను వీక్షించారు. శనివారం కొల్లాపూర్ మండలం అమరగిరి అందాలను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు రాష్ట్ర పర్యాటక శాఖ అధికారులు పర్యాటక ఇన్వెస్టర్స్‌తో కలిసి నాగర్‌కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ అమరగిరి ప్రాంతంలోని ఐ ల్యాండ్‌లను సందర్శించారు. పర్యాటకంగా ఈ ప్రాంతంలో అభివృద్ధి చేస్తే గ్రామ ప్రజలకు జీవన ఉపాధి లభిస్తుందని వారికి తెలియజేసి అభివృద్ధి ప్రణాళికల గురించి వారితో చర్చించారు. ఈ సందర్భంగా అమరగిరి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అమరగిరి గ్రామ నాయకుడు రాఘవేందర్ ఇన్వెస్టర్స్ ను కోరారు.

ఆశా కార్యకర్తలు పండుగకు పస్తులేనా..!


ఫైల్ ఫోటో..

నవతెలంగాణ-అచ్చంపేట

దసరా పండుగ అన్ని వర్గాలలో తెలంగాణ రాష్ట్రంలో పెద్ద పండుగ. సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతకమ్మ పండుగ ఈ రెండు పండుగలపై ప్రధానంగా మహిళలు ఎన్నో ఆశలు పెట్టుకుంటారు. కానీ ఆశ కార్యకర్తలకు అందవలసిన డబ్బులు బ్యాంక్ ఖాతాలలో ప్రభుత్వం జమ చేయడం లేదు. దీంతో ఆశా కార్యకర్తలు ఆశగా డబ్బుల కోసం ఎదురుచూస్తున్నారు. ఆశా కార్యకర్తలు పండుగలకు పస్తులేనా అంటూ ఆందోళన చెందుతున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 27 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 900 మంది ఆశా కార్యకర్తలు పని చేస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖలో ప్రభుత్వం ఏ పథకం తీసుకొచ్చిన ముందుగా సర్వే చేసేది ఆశా కార్యకర్తలే. చెంచు పంటలు ఏజెన్సీ గ్రామాలు గిరిజన తండాలు ఇంటింటికి తిరిగి కుటుంబాలు ఆరోగ్య సర్వేలు చేసేది ఆశ కార్యకర్తలు. వారు సేకరించిన సమాచారాన్ని వైద్యులు ఉన్నత అధికారులకు పంపిస్తారు. 2022-23 సంవత్సరంలో సర్వే డబ్బులు బకాయిలున్నాయి. లెప్రసీ సర్వే రెండు విడతల చేశారు. ఒక్కొక్క ఆశా కార్యకర్తకు 1050 రూపాయలు చొప్పున తొమ్మిది లక్షల 45 వేల రూపాయలు చెల్లించాల్సి ఉంది. ఏడాది గడుస్తున్నా నిధులు జామ కావడం లేదు. మళ్లీ అదనంగా పల్స్ పోలియో సర్వే, ఇంటింటి జరం సర్వే చేస్తున్నారని ఆశా కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైద్యారోగ్య శాఖ అధికారులు పాలకులు ఆశ కార్యకర్తల సమస్యలను ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

అధికారులకు వినతిపత్రాలు ఇచ్చిన పట్టించుకోవడం లేదు..



లెప్రసి సర్వే డబ్బులు, పారితోషికం డబ్బులు ఇవ్వాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇచ్చినా పట్టించుకోవడం లేదు. అన్ని సర్వేలు చేపిస్తున్నారు. కానీ ప్రతినెల పారతోషికం ఇవ్వడం లేదు. ఆశ కార్యకర్తల సేవలను ప్రభుత్వం గుర్తించాలి. సర్వే చేసిన రెండు రోజుల్లో డబ్బులు ఖాతాలో జమ చేయాలి.

- కళావతి, ఆశా కార్యకర్తల సంఘం జిల్లా అధ్యక్షులు

సామాజిక అసమానతలపై రాజీలేని పోరాటాలు చేస్తాం

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న



నవతెలంగాణ-తెలకపల్లి

సామాజిక అసమానతలపై రాజీలేని పోరాటాలు కొనసాగిస్తామని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలో బస్టాండ్ దగ్గర కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేవీపీఎస్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో వివిధ నియోజక వర్గాలలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ రుణాలు వెంటనే విడుదల చేయాలని, జిన్‌కుంట లేదర్ పార్కును ప్రారంభించాలని కోరారు. కుల వివక్షత అంటరానితనంకు వ్యతిరేకంగా సామాజిక, ఆర్థిక, అంతరాలకు వ్యతిరేకంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ప్రజల తరపున నిరంతరం రాజీలేని పోరాటాలను కొనసాగిస్తుందన్నారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం 26 ఏళ్ల నుండి ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన, వివక్షత నిర్మూలనకై 1998 అక్టోబర్ 2న ఆవిర్భవించిన కేవీపీఎస్ దళిత బడుగు పీడిత వర్గాల ఐక్యతకై పనిచేస్తుందన్నారు. రాజ్యాంగంలో 14వ అధికరణ నుండి 23 వరకు దళితుల సామాజిక ఆర్థిక అసమానతలను నిర్మూలించే అధికరణలు ఉన్న దేశంలో నేటికీ అంటరానితనం అన్ని రకాల వివక్షలు దళితులపై కొనసాగుతున్నాయన్నారు. నేటికీ దళితులను వెట్టిచాకిరి బలవంతపు చాకిరి వెలివేతలు భావ ప్రకటన స్వేచ్ఛను హరిస్తున్నారన్నారు. దేశాన్ని పరిపాలిస్తున్న పాలకులు చట్టంలో ఉన్న అధికరణలను చిత్తశుద్ధితో అమలు చేయడంలో విఫలం అయ్యారని విమర్శించారు.సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా కేవీపీఎస్ నిర్విరామమైన పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కేవీపీఎస్ మండల అధ్యక్షుడు కొంగరి కాశన్న, గోపాస్ రమేష్, అల్వాల భాస్కర్, వెంకటయ్య, సురేంద్రకుమార్ఉన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తులు చేసుకోవాలి

- జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి పీవీ.శ్రవణ్ కుమార్

నవతెలంగాణ-కందనూలు

జిల్లాలోని షెడ్యూల్ కులానికి చెందిన విద్యార్థులు 2024-25 విద్యాసంవత్సరానికి ప్రభుత్వం చెల్లించే ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి పీవీ.శ్రవణ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు ప్రక్రియ మూడు దశల్లో ఉంటుందని, డెమో అథెంటికేషన్, బయోమెట్రిక్ అథెంటికేషన్, రిజిస్ట్రేషన్ దశలు ఉంటాయన్నారు. మొదటి దశలో ఈ పాస్ వెబ్‌సైట్‌లో నూతన/రిన్యూవల్ రిజిస్ట్రేషన్‌లో భాగంగా ఆధార్‌కార్డు నంబర్ సమర్పించి, ఎస్ఎస్సీ వివరాలతో సరి చేసుకోవాలన్నారు. రెండో దశలో బయోమెట్రిక్ అథెంటికేషన్ చేయాలని, ఒక వేళ వివరాలు సరిపోకపోతే విద్యార్థి ఉన్న రికార్డు ఆధారంగా మీసేవా కేంద్రాల్లో అప్‌డేట్ చేయాలన్నారు. మూడో దశలో గతంలో మాదిరిగా వేతనాల వివరాలను పూర్తిగా నింపి, దరఖాస్తులు సమర్పించాలన్నారు. పూర్తి వివరాలకు జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.

ఈ-పాస్ వెబ్‌సైట్లో దరఖాస్తు ఇలా చేసుకోండి..

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ విద్యార్థుల కోసం ఈ-పాస్ వెబ్‌సైట్ దరఖాస్తును అందుబాటులోకి తీసుకొచ్చింది. 2024-25లో కొత్తగా చేరిన, అప్పటికే విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు దరఖాస్తు చేయాలి. మొదటి దశలో డెమోగ్రాఫిక్ మ్యాచింగ్, రెండోదశలో బయోమెట్రిక్ ఆథెంటిఫికేషన్ ఉంటుంది. మూడో దశలో దరఖాస్తు పూర్తి చేయాలి. డే స్కాలర్, కాలేజీ అనుబంధ హాస్టళ్ల విద్యార్థులు సైతం ఇదే తరహాలో పూర్తి చేయాలి. డెమోగ్రాఫిక్ ఆథెంటిఫికేషన్ కోసం విద్యార్థి ఆధార్‌లోని పేరు, పదో తరగతి ధ్రువీకరణ పత్రంలో పేరు సరిపోలాలి. టెన్త్‌క్లాస్ హాల్‌టికెట్ నంబర్, పుట్టినతేదీ, ఉత్తీర్ణత సాధించిన ఏడాది, రెగ్యులర్/ప్రైవేటు వివరాలు నమోదు చేయాలి. విద్యార్థి పేరు, తండ్రి పేరు, పుట్టినతేదీ కనిపిస్తాయి. స్టూడెంట్ జెండర్, కులం, ఉపకులం, ఆధార్ నంబర్, మొబైల్ నంబరు, చదువుతున్న యూనివర్సిటీ/బోర్డు, కళాశాల పేరు, ఊరు నమోదు చేసి సబ్మిట్ చేయాలి. అనంతరం డెమో ఆథెంటిఫికేషన్ జరుగుతుంది. పదో తరగతి మెమో, ఆధార్‌లోని వివరాలు సమానంగా ఉంటే విజయవంతమైనట్టు ఫోన్‌కు మెసేజ్ వస్తుంది. డెమోగ్రాఫిక్ ధ్రువీకరణ ఫెయిలైతే దాని ప్రకారం ఆధార్‌లో మార్పులు చేసి ధ్రువీకరించుకున్నాక దరఖాస్తు నంబరు వస్తుంది. తర్వాత రెండో దశకు ఆ వివరాలతో మీ సేవ కేంద్రానికి వెళ్లి బయోమెట్రిక్ ఆథెంటిఫికేషన్ ఇవ్వాలి. అప్పుడే రెండోదశ దరఖాస్తు పూర్తవుతుంది. బయోమెట్రిక్ పూర్తయిన తరువాత విద్యార్థి వివరాలు నమోదు చేస్తేనే దరఖాస్తు పూర్తవుతుంది. దీన్ని పరిశీలన కోసం కళాశాలలో ఇవ్వాలని ఆయన తెలిపారు.

తల్లిదండ్రులను చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

- జిల్లా అడిషనల్ కలెక్టర్ సీతారామారావు



నవతెలంగాణ-కందనూలు

తల్లిదండ్రులను చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై, ప్రతి ఒక్క కుటుంబ సభ్యులపై ఉండదని జిల్లా అడిషనల్ కలెక్టర్ సీతారామారావు అన్నారు. శనివారం ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ వృద్ధుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయన హాజరై మాట్లాడుతూ తల్లిదండ్రుల లేదా వయోవృద్ధుల మెయింటెనెన్స్ గురించి, మెయింటెనెన్స్ ట్రిబ్యునల్, ఫస్ట్ లెవెల్ ట్రిబ్యునల్ గురించి తెలియజేస్తూ వయోవృద్ధులకు ఉన్న సమస్యల గురించి నేరుగా జిల్లా కలెక్టర్‌కు, ఆర్డీఓని కూడా సంప్రదించవచ్చని తెలిపారు. ఈ సమాజంలో మారుతున్న కాలానుకునే మానవులు అనేక విధాలుగా తయారవుతున్నారు. మనల్ని కని పెంచిన తల్లిదండ్రులను మర్చిపోయి ఏదో వివిధ బీజీలైఫ్ ద్వారా ఎక్కడికో వెళ్లి తల్లిదండ్రులను కూడా పట్టించుకోని స్థితిలో ఉన్నారు. కాబట్టి తల్లిదండ్రుల చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ప్రతి ఒక్క కుటుంబ సభ్యులపైనఉంది. ఏప్పుడైతే మన తల్లిదండ్రుల మనం మంచిగా చూసుకుంటే అదేవిధంగా మనల్ని కూడా మన పిల్లలు అలాగే చూసుకుంటారని కలెక్టర్ తెలిపారు. వయోవృద్ధులకు ఉన్న వివిధ చట్టాల గురించి వివరంగా వివరించారు. కార్యక్రమానికి జిల్లా సంక్షేమ శాఖ అధికారిని కే.రాజేశ్వరి, వివిధ జిల్లా శాఖల అధికారులు హెల్త్ డిపార్ట్మెంట్ డాక్టర్ రవికుమార్, వయోవృద్ధుల యూనియన్ అధ్యక్షులు శ్రీనివాసులు, డాక్టర్ రవి శంకర్ ప్రభుత్వ ఆస్పత్రి, కృష్ణమోహన్ కొల్లాపూర్, మేరీ థామస్ బిజినపల్లి, వెంకటయ్య, కల్వకుర్తి, శ్రీనివాసులు, హెచ్ఎం శ్రీధర్ రిటైర్డ్ హెచ్ఎం, సంధ్యారాణి అచ్చంపేట వృద్ధాశ్రమ నిర్వాహకురాలు, అలాగే ఐదు ప్రాజెక్టుల సీడీపీఓలు పోషణ అభియాన్ జిల్లా కో-ఆర్డినేటర్ విజ్ఞానం, సఖి కో-ఆర్డినేటర్ సునీత, వయోవృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం చేశారు.

సూర్య ప్రకాష్ రావును కేటీఆర్, హరీష్ రావు అభినందనలు

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

పట్టణ సమీపంలోని సూర్యలత స్పిన్నింగ్ మిల్లులో ఇటీవల జరిగిన కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి సంచలన విజయం సాధించిన సూర్య ప్రకాష్ రావును మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందించారు. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు కలిసి శనివారం వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ సూర్య ప్రకాష్ రావుకు శాలువా కప్పి సన్మానించారు. ఇదే స్ఫూర్తితో పనిచేసి నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మట్టి కర్పించడం గొప్ప విషయమని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ జంగయ్య, పాండు గౌడు, కిషోర్ రెడ్డి, లింగం, వట్టపు కిషోర్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





పెద్దగుట్టను పరిశీలించిన రాష్ట్ర పర్యాటక శాఖ అధికారులు

పెంట్లవెల్లి : మల్లేశ్వరం గ్రామంలో ఉన్న ఐలాండ్‌ను పర్యాటక కేంద్రంగా రూపుదిద్దాలని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు రాష్ట్ర పర్యటకశాఖ అధికారులు పర్యాటక ఇన్వెస్టర్స్ మల్లేశ్వర గ్రామాన్ని పరిశీలించారు. పర్యటక కేంద్రంగా మార్చడానికి అనుకూలమైన వాతావరణం కృష్ణ పరిహార ప్రాంతంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో పర్యాటకులను ఆకర్షిస్తుందని, ఇందుమూలంగా రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసిందని వారు తెలిపారు. సర్వే నెంబర్ 65 దాదాపు 15 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పెద్దగుట్టలో టూరిజం ఏర్పాటు చేయడానికి సానుకూలమైన వాతావరణముందని ఆంధ్రప్రదేశ్, తెలంగాణల మధ్య సరిహద్దు ప్రాంతంగా మరింత ముందుకు అభివృద్ధి పథంలో ఉంటుందన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో పెద్దగుట్టకు సంబంధించిన వివరాలను సమగ్రంగా పరిశీలించామని ప్రభుత్వానికి నివేదికను అందించి మల్లేశ్వరంలో త్వరలోనే సంబంధిత పనులను ప్రారంభించేలా చూస్తామని నాగర్‌కర్నూల్ పర్యాటక శాఖ అధికారి పసుపుల నరసింహ అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరసింహ, భోగ్యం నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజులకు అండదండగా నిలుస్తా : ఎమ్మెల్యే



నవతెలంగాణ-కందనూలు

ముదిరాజులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులతో సమన్వయంతో ముందుకు వెళ్దామని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని గన్యాగుల గ్రామంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన భవన నిర్మాణాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మహేష్ ముదిరాజు అధ్యక్షత వహించక ఆయన మాట్లాడుతూ అడిగిన విధంగా కలెక్టర్‌తో చర్చించి ప్రభుత్వ భూమిని కేటాయించేందుకు కృషి చేస్తానన్నారు. వీధిలైట్ల సమస్య కోసం వినతిపత్రం అందించాలని కోరారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజులను ఆదుకునేందుకు ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తామని, అధికారులు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురాకుండా నాణ్యమైన చేప పిల్లలను సరఫరా చేయాలని శాఖ ఏడిని ఆదేశించారు. ప్రభుత్వం ముదిరాజులను ఆదుకునేందుకు అనేక పథకాలను ప్రవేశపెడుతున్నామని, వాటిని సద్వినియోగం చేసుకొని అధిక ప్రయోజనం పొందాలని కోరారు. నియోజకవర్గంలో అత్యధిక మందికి లబ్ధి చేకూరే విధంగా యూనిట్ల మంజూరుకి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

మండల మహాసభలను జయప్రదం చేయండి

- సీఐటీయూ మండల నాయకులు పరశురాములు



నవతెలంగాణ-ఊరుకొండ

మండల కేంద్రంలోనిర్వహిస్తున్న సెంటర్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్(సీఐటీయూ) మండల ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు, సీఐటీయూ మండల నాయకులు ఏ.పరశురాములు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరంతరం కార్మిక వర్గ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూనే దేశసమైక్య, సార్వ భౌమత్వ ప్రజా స్వామ్య హక్కుల కోసం సీఐటీయూ నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు. మండలంలోని గ్రామపంచాయతీ, ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు, మధ్యా హ్న భోజన పథకం కార్మికులు, వివోఏ, ఎఫ్ఏ, భవన నిర్మాణ కార్మికులు, ఇతర కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు గాని పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు గాని లేని దుర్భర పరిస్థితి కొనసాగుతుందని పేర్కొన్నారు. మండల మహాసభ ద్వారా నిర్మాణం ఫలితం చేసుకుని కార్మిక సమస్యలపై జరిగే పోరాటాలకు మీ వంతు సహాయ సహకారాలు అందించి మండల మహాసభల ను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

బస్టాండ్‌లో వృద్ధుడు మృతి

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్



జిల్లాలోని ఆర్టీసీ బస్టాండ్‌లో శనివారం పొన్నకల్ గ్రామవాసి కొమ్ము వెంకటయ్య (70) మృతి చెందారు. వివరాల్లోకి వెళితే, భార్యాభర్త అయిన కొమ్ము వెంకటమ్మ, కొమ్ము వెంకటయ్య తమ గ్రామం నుండి తాడూరు మండలంలోని స్వామి గేటు దగ్గరకు వెళ్ళుటకు నాగర్‌కర్నూల్ బస్టాండ్‌కు చేరుకున్నారు. కల్వకుర్తి బస్సు వచ్చే వరకు బస్టాండులో కూర్చున్నారు. బస్సు వచ్చిన సంగతి తెలుసుకొని వృద్ధుని భార్య పిలిస్తే పలకడం లేదని, తోటి ప్రయాణికులు చూసి చనిపోయిన విషయం బస్టాండ్ డ్యూటీలో ఉన్న కంట్రోలర్ చెప్పారు. ప్రయాణికుల ద్వారా తెలుసుకున్న కంట్రోలర్ 108కు సమాచారం ఇవ్వగా వారు వచ్చి వృద్ధుడు చనిపోయినట్లు నిర్ధారించారు. డ్యూటీలో ఉన్న సిబ్బందికి, పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు అంబులెన్స్ ద్వారా డెడ్‌బాడీని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వృద్ధుడు చనిపోయిన విషయాన్ని పొన్నకల్ గ్రామస్తులకు తెలిపినట్లు సమాచారం.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వ్యక్తులకు కౌన్సిలింగ్

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా నడుచుకుంటున్న వాహనదారులతో నాగర్‌కర్నూల్ సీఐ కనకయ్య, ఎస్సై గోవర్ధన్, ట్రాఫిక్ ఎస్ఐ కళ్యాణ్ శనివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. జిల్లాఎస్పీ ఆదేశాల మేరకు, నాగర్‌కర్నూల్ జిల్లాలోని పోలీస్ స్టేషన్ నందు నిర్వహించిన ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించి, డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన 150 మందితో టౌన్‌లో ర్యాలీ నిర్వహించి ఆర్టీసీ బస్టాండ్ దగ్గర, అంబేద్కర్ విగ్రహం దగ్గర మరోసారి తప్పు చేయమని వారితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ట్రాఫిక్ ఎస్ఐ కళ్యాణ్ మాట్లాడుతూ ఇకముందు డ్రంక్ అండ్ డ్రైవ్, వితౌట్ హెల్మెట్, మైనర్ డ్రైవింగ్, వితౌట్ నెంబర్ ప్లేట్ తో వాహనాల నడిపితే వారి యొక్క వాహనాలను సీజ్ చేయడంతో పాటు వాళ్లను జైలుకు పంపించడం ఖాయమని కఠినమైన హెచ్చరికలు జారిచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పోలీస్ స్టేషన్‌ల నుండి కానిస్టేబుల్స్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.



విద్యుత్ అంతరాయం కల్గగుండా చూడాలని ధర్నా



నవతెలంగాణ - మల్దకల్

విద్యుత్ అంతరాయం కల్గగుండా చూడాలని అడవి రావుల చెర్వు గ్రామస్తులు అన్నారు. మండలం అడవి రావుల చెర్వు గ్రామంలో నిరంతరం విద్యుత్ అంతరాయం కల్గుతుండటంతో గ్రామస్తులు మద్దెల బండ సబ్ స్టేషన్ లో ధర్నకు దిగారు.చినుకు పడితే చాలు రాత్రి మొత్తం విద్యుత్ ఆపేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీంతో విసుగు చెందిన గ్రామ ప్రజలు ధర్నాకు దిగి మాకు విద్యుత్ అంతరాయం కల్గగుండా చూడాలని పై అధికారులకు విన్నవించారు. లైన్మెన్ మహేష్ మాట్లాడుతూ ఉరుముల మెరుపుల కారణంగా ఈ ఊరికి వచ్చే లైన్ లో లూజ్ లైన్లో ఉన్నందున ఒకటి కొట్టుకొని కరెంటు అంతరాయం కలుగుతుంది ఏఈ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో ప్రతి ఏరియాలో కూడా ఇలాంటి ప్రాబ్లమ్స్ చాలా ఉన్నాయి కానీ మేము శాసశక్తుల ప్రయత్నం చేస్తున్నాం మేము ఒకటి చేస్తే మరొక చోట లైన్ ప్రాబ్లం రావడం జరుగుతుంది కనుక ఊరి ప్రజలు మాకు సహకరించగలరని ఏ ఈ అడవి రావులచెరువు ప్రజలను కోరారు అతి తొందరలోనే మీకు విద్యుత్తు అంతరాయం కలగకుండా చూస్తామని తెలపడం జరిగింది. ఇందులో నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు బలిజ రాజు,జయన్న, సర్పంచు కర్రె నర్సింహులు,వెంకటేష్,దర్శెల్లి,శేఖర్ గౌడ్,తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.


గద్వాల తహసీల్దార్ ను కలిసిన రాష్ట్ర విఆర్ఏ సంక్షేమ అధ్యక్షులు ఎన్ గోవిందు నాయుడు

నవతెలంగాణ -ధరూరు



జోగులాంబ గద్వాల జిల్లాలోని గద్వాల మండల కేంద్రంలో శనివారం గద్వాల తహసీల్దార్ కే మల్లికార్జున్ వీఆర్ఏ రాష్ట్ర సంఘ అధ్యక్షుడు నాయకులు ఎన్ గోవిందు నాయుడు మర్యాదపూర్వకంగా తహసీల్దారును శాలువతో కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎన్ గోవిందు మాట్లాడుతూ గద్వాల మండలంలోని వీఆర్ఏ లు కలిసి తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న వీఆర్ఏలకు సమస్యలపై జరుగుతున్న అన్యాయాలు అక్రమాలను సమగ్రంగా విధులు నిర్వహణ పట్ల వీఆర్ఏలకు ప్రమోషన్లు పొందిన వారికి పని భారం కూడా తగ్గించి జీతాలు నెలనెలా సక్రమంగా అందే విధంగా చూడా లన్నారు. అదనంగా సిబ్బందిని పిలిపించి పని భారం తగ్గించాలని తహసీల్దార్ కు విన్నవించారు. కార్యక్రమంలో మాజీ విఆర్ఓ సంఘం నాయకులు వరదరాజులు వీఆర్ఏలు భాష తదితరులు పాల్గొన్నారు

ఉపాధ్యాయ పోస్టులను పెంచాలి



గట్టు : కేటీ దొడ్డి మండలాల కు పూర్తి శాంక్షన్ పోస్ట్ లు భర్తీ చేయడమే కాక విద్యార్థుల సంఖ్యను బట్టి పెంచాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా రాష్ట్రంలో అత్యంత వెనుక వాడు తనానికి గురైనటువంటి జోగులాంబ గద్వాల జిల్లాకు విద్యార్థుల సంఖ్యను బట్టి ఉపాధ్యాయుల నియామకాలను పెంచాలని అలాగే గట్టు కేటిదొడ్డి మండలాలకు మంజూరైన పూర్తి పోస్టులను కేటాయిస్తూనే, నియామకాలను పెంచాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ శనివారం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా అక్షరాస్యత పరంగా పాలకుల నిర్లక్ష్యం చేత వెనుకబాటు తనానికి గురై, దశాబ్దాలుగా ఈ ప్రాంతం విద్యకు నోచుకోబడలేదని జిల్లాలోని గట్టు మరియు కేటి దొడ్డి మండలాలు ఆసియా ఖండంలోనే అత్యంత నిర్లక్ష్యానికి గురయ్యాయని, ఉపాధ్యాయుల కొరత వల్ల సరైన విద్య అందక, ముఖ్యంగా పేద వర్గాల పిల్లలు మధ్యలోనే చదువు ఆపే పరిస్థితి ఉన్నదని కాబట్టి వెంటనే జిల్లాలోని ఉపాధ్యాయ నియమాకాలను పెంచాలని గట్టు కేటి దొడ్డి మండలాలలో చాలా గ్రామాలలో పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత వల్ల డ్రాప్ అవుట్స్ పెరుగుతున్నాయని ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా శాంక్షన్ అయినా పోస్టులను పూర్తిగా నియమించాలని అలాగే జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల సంఖ్యను బట్టి మంజూరు నియామకాలను పెంచాలని అన్నారు. జిల్లాలో బాల కార్మికులు పెరుగుతున్నారని దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి జిల్లాకు విద్యకు సంబంధించి ప్రత్యేక కార్యచరణ ప్రకటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు శ్రీనివాస్ యాదవ్, ప్రేమ్ రాజు రంగస్వామి, వెంకట్ రాములు రాముడు,మల్దకల్, అడవి ఆంజనేయులు,గోపాల్, మీసాల కిష్టన్న,బలిజరాజు రమేష్,లక్ష్మన్న, సుదర్శన్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు హాకీ కిట్టు అందజేత


నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



గద్వాల పట్టణం బాలికల ఉన్నత పాఠశాల లో విద్యార్థినిలకు, జాతీయ క్రీడ హాకీ ప్లేయర్స్ కు హాకీ కిట్టును నవభారత్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కరాటే శ్రీహరి, ఉపాధ్యక్షులు ఎం కృష్ణయ్య జోగులాంబ గద్వాల జిల్లా ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జహీరుద్దీన్ , రాజా నందం, ఫిజికల్ డైరెక్టర్ కె స్రవంతి, జోగులాంబ గద్వాల జిల్లా ఆనంద్, సెక్రటరీ పి. జితేందర్, కబడి సీనియర్ క్రీడాకారుడు నర్సింహులు, పాల్గొన్నారు. నవభారత్ ఫౌండేషన్ వారిని ఆనంద్ అభినందించారు. జోగులాంబ గద్వాల జిల్లా క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశం చాలా మంచిదన్నారు, సెక్రటరీ జితేందర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో క్రీడాకారులను ప్రోత్సహించాలన్న నవభారత్ ఫౌండేషన్ వారిని మనస్పూర్తిగా అభినందించారు, ప్రధానోపాధ్యాయులు జహీరుద్దీన్ మాట్లాడుతూ మా స్కూల్లో క్రీడాకాలను ప్రోత్సహిస్తున్న నవభారత్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి మాస్టర్ కరాటే శ్రీహరి, ఉపాధ్యక్షులు కృష్ణయ్యని మనస్పూర్తిగా అభినందించారు , ఫిజికల్ డైరెక్టర్ స్రవంతి మాట్లాడుతూ నవభారత్ ఫౌండేషన్ వారిని హాకీ కిట్టు ఇవ్వమని అడిగిన మరుక్షణమే మా స్కూల్ విద్యార్థిని లకు హాకీ కిట్టును బహుమతి గా ఇచ్చిన నవభారత్ ఫౌండేషన్ వారికి మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలిపారు, కార్యక్రమంలో మాస్టర్ శ్రీహరి ఉపాధ్యక్షులు కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

కార్యకర్తలే పార్టీకి బలం బలగం..

నవతెలంగాణ - మల్దకల్



ప్రతి కార్యకర్తకు అండగా వుండే పార్టీ బీఆర్ఎస్ అని బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు అన్నారు. శనివారం గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం కేంద్రంలోని శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా కేసీఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా పార్టీలకతీతంగా ప్రతి గడపగడపకు అందించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. అడ్డమైన హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో విఫలమైందని వారు ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రశ్నిస్తామని అన్నారు. అనంతరం, మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు,పార్టీ కార్యకర్తలు బాసు హనుమంతు నాయుడు ను శాలువాతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అంగడి బసవరాజ్, మోనేష్,జనార్ధన్ రెడ్డి,శేఖర్ నాయుడు,తిరుమలేష్,గంజిపేట రాజు, మజ్జు,ముని,.రాము, వెంకటేష్,రాజు నాయుడు,ధరూర్ వెంకటేష్,తిమ్మప్ప గౌడ్,గోపాల్, బోజ్జయ్య, నాగరాజు,లోకేష్,కామేష్ గ్రామాల పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

సకాలంలో డబుల్ బెడ్ రూమ్ పనులు పూర్తి చేయాలి

-కలెక్టర్ బి ఎం సంతోష్



నవతెలంగాణ -గద్వాల

పట్టణ శివారులో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అన్ని సౌకర్యాలతో పూర్తి చేయాలని కలెక్టర్ బి ఎం సంతోష్ అధికారులను ఆదేశించారు. శనివారం దౌదర్‌పల్లి సమీపంలో నిర్మిస్తున్న రెండు పడక గదుల ఇండ్లను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పనుల పురోగతిపై వివరాలు అడిగి . తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని రకాల సదుపాయాలతో సకాలంలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయా లని అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న నీటి సరఫరా, విద్యుత్ కనెక్షన్లు, డ్రైనేజ్ వ్యవస్థ, సెప్టిక్ ట్యాంక్ , పరిసరాల సుందరీ కరణ వంటి మౌలిక వసతులు అన్ని పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఎలక్ట్రిసిటీ డిఇ లక్ష్మీనాయక్, పంచాయతీరాజ్ ఈ.ఈ దామోదర్ రావు, పంచాయత్ రాజ్ డి.ఈ. లక్ష్మన్న, ఇరిగేషన్ ఈఈ గ్రిడ్ శ్రీధర్ రెడ్డి, గద్వాల తహసీల్దార్ మల్లికార్జున్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరి ంచాలి

: అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



భూముల క్రమ బద్ధీకరణకు సంబంధించి దాఖలైన ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వి.లక్ష్మి నారాయణ అధికారులకు ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ రెవెన్యూ తమ చాంబర్ నందు అన్ని మండలాల ఆర్.ఐ లు, ఇరిగేషన్ ఎ.ఈ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించాలని, ముందుగా అన్ని దరఖాస్తుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యల గురించి అధికారులను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను సర్వే నెంబర్ వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం/మున్సిపాలిటీ లలో బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు భూమి కో ఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేయాలన్నారు.అదే సమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్ జోన్ , నాలా, చెరువులు ,హెరిటేజ్ బిల్డింగ్ ,డిఫెన్స్ ల్యాండ్ పరిధిలో ఉన్నదా అని పరిశీలించాలని సూచించారు. బృందంలోని సభ్యులందరూ లాగిన్ అయ్యే విధంగా చూడా లన్నారు. ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి కుర్మన్న,అన్ని మండలాల ఆర్.ఐ లు, ఇరిగేషన్ ఎ.ఈ లు, తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) జయంతి

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, కార్మికుల హక్కుల కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు గడ్డం వెంకటస్వామి అని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు.శనివారం ఐ.డి.ఓ.సి అవరణలో కలెక్టరేట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమర యోధుడు, కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా)జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసం దర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర తొలి, మలిదశ ఉద్యమాల్లో ఎంతో ముఖ్యపాత్ర పోషించారని, కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు స్పూర్తిదాయకమని అన్నారు. సింగరేణి కార్మికుల హక్కులు కాపాడేందుకు, వారి జీవితాల్లో మంచి మార్పు తీసుకురావడానికి ఎంతో కృషి చేశారన్నారు. ఆయన సంకల్పం, పట్టుదల, ప్రజల పట్ల ఆయనకున్న అనురాగం అందరికీ ఆదర్శప్రాయమని, నేటి తరాలకు ఆయన జీవితం స్పూర్తిగా నిలుస్తుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వి.లక్ష్మి నారాయణ, ఏ.ఓ. వీర భద్రప్ప, జెడ్పీ సి.ఈ.ఓ కాంతమ్మ ,ఇంచార్జ్ బీసీ సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు, ఎస్.సి సంక్షేమ శాఖ అధికారి సరోజమ్మ, జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గద్వాల గ్రంథాలయాన్ని మహబూబ్ నగర్ గ్రంథాలయంగా మారుస్తా

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



సమాజంలో మార్పు తీసుకొచ్చేందుకు గ్రంథాలయాలు ఎంతో దోహదం చేస్తాయని, గద్వాల గ్రంథాలయాన్ని మహబూబ్ నగర్ గ్రంథాలయంగా మార్చేందుకు కృషి చేస్తానని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ రియాజ్ తెలిపారు. శనివారం గద్వాల జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రియాజ్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా గ్రంథాలయం ఏ విధంగా అభివృద్ధి చెందిందో గద్వాల కేంద్ర గ్రంథాలయాన్ని కూడా ఆ విధంగా అన్ని వసతులతో, సరిపోనుగా వివిధ పోటీ పరీక్షల పుస్తకములు అన్ని వర్గాలకు అంబాటులో ఉండేటట్లు నా యొక్క సహాయ,సహకారాలు అందిస్తానని చెప్పి పాఠకులతో చర్చించడం జరిగింది. ఉమ్మడి జిల్లా పై ప్రత్యేక దృష్టి సారించి వెనుకబడిన జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందెటందుకు అడుగులు పడేటట్టు కృషి చేస్తానని తెలిపారు. గ్రంథాయాలయ భవనాలకు స్థలాలు ఉన్నట్లయితే నూతన భవన నిర్మాణాల కోసం కృషి చేస్తానని, భవిష్యత్ తరాలకు విజ్ఞానాన్ని పెంపొందింకొనుటకు గ్రంథాలయాలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. పాఠకులకు అన్ని పోటీ పరీక్షల పుస్తకాలు, సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోటానికి తనవంతు ప్రయత్నిస్తానని అన్నారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో వసతులు, సౌకర్యాల పై యువతను ఆరా తీయగా గ్రంథాలయ భవనాన్ని విస్తరించాలని మరిన్ని పోటీ పరీక్షల పుస్తకాలు, మానపత్రికలు అన్నిరకాలుగా సమకూర్చాలని కోరారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

- ఎన్నికలకు అనుముతుల లేకున్నా.. చేసిన పనులకు నిధులు ఇస్తున్నాం
- 10 ఏళ్లుపాటు ఎమ్మెల్యేగా ఉన్న వారు మాటల తీరు ఇదేనా..
- నాకు సంబందం లేని వాటిగురించి నేను ఎలా బాధ్యత వహిస్తా
- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి

శాసన సభ ఎన్నికల ముందు మేము ఇచ్చిన హామీలలో ప్రాధాన్యత క్రమంగా అమలు చేస్తున్నాం. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ. 500లకే గ్యాస్, బీమా, రైతు రుణమాఫి వంటివి ఇప్పటికే అమలు చేశాం. అక్కడక్కడ సాంకేతిక కారణాల వల్ల కొందరికి అమలు కాలేదు. వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. సమస్యలు పరిష్కారం కాగానే అందరికి రుణమాఫీ వర్తిస్తోంది. 10 ఏళ్లపాట ఎమ్మెల్యేగా ఉన్న వారు విజ్ఞతతో మాట్లాడాలి. నాకు సంబంధం లేని వాటిని మీడియా సమావేశంలో నన్ను బాధ్యున్ని చేయడం సరికాదు. ఎన్నికలకు ముందు ఎమ్మెల్యే విచ్చలవిడిగా పనులు చేశారు. ఎన్నికలో గెలవడానికి నానా యాతనలు పడ్డారు. ఇప్పుడు వాటికి నిధులు ఇచ్చి పనులు పూర్తి చేస్తున్నాము. కాంగ్రెస్ పార్టీ నాయకుల విధానాలను ప్రతి పక్ష పార్టీ నాయకుల మాటలను ప్రజలు గమనిస్తున్నారు. వారికే కాలమే సమాదానం చెబుతుందని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు.

నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



నవ : అభివృద్ధి చేయడం లేదన్న ప్రతి పక్ష పార్టీల నాయకులు మాటలకు మీరు ఏం సమాదానం చెబుతారు.

ఎమ్మెల్యే : మేము అధికారంలోకి వచ్చి 9 నెలలు కావస్తోంది. 9 ఏళ్లపాటు అధికారంలో ఉన్న వారు చేసిన వారు ఏం ఒరగబెట్టారో ఈ నియోజకవర్గ ప్రజలకు తెలుసు. నేను చెప్పాల్సిన అవసరం లేదు. అందుకే కదా వారిని ప్రతిపక్షంలో కూర్చోబెట్టి మాకు అధికారం కట్టబెట్టింది. ఎన్నికలకు ముందు పట్టణ ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు ఆగమేగాల మీద తీర్మాణం లేకుండా అనుమతులు తీసుకోకుండా 7 కిలోమీటర్ల మేర రోడ్డును తవ్వారు. వీటికి నిధులు ఇవ్వకుండా పనులు ఎలా మొదలు పెడుతారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మేము రూ. 7 కోట్లు మంజూరు చేయించాం. ఇంత చేస్తుంటే మాజీలకు మతిస్థిమితం కల్పోయినట్లుగా మాట్లాడుతున్నారు. ప్రతి ఎస్సీ కాలనీకి ఇజీఎస్ పథకం కింద రోడ్లను వేశాం. ముఖ్యంగా ప్రతి గ్రామానికి రూ. 10 లక్షలు వెచ్చించి పనులు నిర్వహిస్తున్నాం. ఈ పనులకు గాను రూ. కోటి ఖర్చు చేస్తున్నాం. తొందరలోనే మెడికల్ కళాశాలకు అను బందంగా 505 పడకల ఆసుపత్రిని నిర్మిణం కోసం భూమి పూజ చేయబోతున్నాం . తూడుకుర్తి పీహెచ్‌సీ శంకుస్తాపన చేయబోతున్నాం. పాదయాత్రల ద్వారా ఊకదంపుడు ఉపన్యాసాలు చేసి 76 కోట్లతో మార్కెండేయ ప్రాజెక్టును మొదలు పెట్టారు. ఇంత అట్టహాసంగా మొదలు పెట్టి రూ. 16 కోట్లను మాత్రమే కెటాయించారు. ఇప్పుడు మిగితా డబ్బులు మా ప్రభుత్వమే మంజూరు చేసింది. పంపు హౌజ్ బిల్డింగ్‌ను నిర్మించాం. ఈనెల ఆఖరులోగా పనులు పూర్తి చేసి ప్రారంబం చేస్తాం. 7 వేల ఆయకట్టుకు నీరందించే ఈ ప్రాజెక్టుకు ఇప్పటికీ ఎల్ఎ ఇవ్వలేదు. రూ. 4 కోట్లు రైతులకు అందజేశాం. 62 కోట్లతో పంపుహౌజ్, ఎలక్ట్రిసిటీ పనులు పూర్తి చేసుకొని 10 రోజుల్లో డ్రైరన్ చేయబోతున్నాం. పెండింగ్ పనుల కోసం ఎస్‌డీఎఫ్ నిధుల నుండి ఐదు కోట్లను విడదల చేశాం. వెంకటాద్రి ద్వారా 40 వేల ఎకరాలకు సాగునీరు అందిం చేందుకు టెండర్లు వేయబోతున్నాం. ఆర్ అండ్‌బీ రోడ్లకు రూ. 100 కోట్లు రాబో తున్నాయి. ప్రతి తండాకు రూ. 50 లక్షలు రోడ్లకోసం ఇవ్వబోతున్నాం . జూనియర్ కళాశాల కొత్తబవనం నిర్మించే యోచనలో ఉన్నాం. సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయబోతున్నాం.

నవ : మీరు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రతి పక్ష పార్టీల కార్యకర్తలు నాయకులపై కేసులు పెడు తున్నారనే విమర్శలకు ఏమంటారు.

ఎమ్మెల్యే : మానాన్న 45 ఏళ్లుగా రాజకీయాలలో ఉన్నారు. ఆయన రాజకీయ జీవితం ఈ ప్రాంత ప్రజలకు తెలియనిది కాదు. అతను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మా అభిమానులపై ఎంతయ మందిపై కేసులు పెట్టారో అందరికి తెలుసు. మాపై బురద జల్లే ప్రయత్నం చేస్తే... ఈ ప్రాంత ప్రజలు ఎవ్వరూ... నమ్మరు.

నవ : మీ ప్రధాన లక్ష్యం ఏమిటి

ఎమ్మెల్యే : విద్య వ్యవసాయం, వైద్యం ఈ మూడింటి మీద దృష్టి పెడతాం. మా ప్రభుత్వం ఆదిశగా అడుగులు వేస్తోంది. తెలంగాణ ప్రభుత్వ విధానాలు ఇప్పటికే అందరికి తెలుస్తున్నాయి. సంక్షేమ పథకాల అమలు చేయడం కోసం ఎన్ని కష్టాలు వచ్చినా.. వెనకడుగు వేసేది లేదు. ప్రజల కున్న సమస్య ఏదైన మా దృష్టికి తీసుక రావాలని కోరుతున్నాం. మేము పాలితులం కాదు ప్రజా సేవకులంగా పనిచేస్తున్నాం.

మాచర్లలో మెరిసిన ఆణిముత్యాలు

నవ తెలంగాణ - గట్టు



రెండు రోజుల క్రితం వెలువడిన డిఎస్సీ ఫలితాలలో గట్టు మండలం మాచర్ల గ్రామానికి చెందిన నాగేళ్లి నర్సింహులు డిస్టిక్ 20 వ ర్యాంక్ సాధించి ఎస్‌జిటి ఉద్యోగానికి ఎంపిక అయ్యాడు అలాగే కానికే నరేష్ 2వ ర్యాంక్ సాధించి ఎస్సే ఉద్యోగానికి ఎంపిక సందర్భంగా వారి స్వగ్రాహానికి వెళ్లి శాలువాతో ఆయన ఘనంగా సత్కరించారు. అనంతర వారు మాట్లాడుతూ ప్రోత్సహించిన వారి తల్లిదండ్రులకు మిత్రులకు అభినందనలు తెలిపారు. ప్రతి డీఎస్సీ కాంపిటేషన్ ఎగ్జామ్ లో పాల్గొని సత్తా చాటుతున్న మాచర్ల గ్రామం యువత ఇలాగే చాలామంది యువత వీరిని చూసి ఇన్స్పైర్ అవ్వాలని నేటి యువత మంచి మంచి ఉద్యోగాలు సంపాదించాలని తెలిపారు.కార్యక్రమంలో కిరణ్ మాచర్ల గ్రామ యువ నాయకుడు పీజీ నర్సప్ప ఐకెపి ప్రకాష్, వినీత్,నరేష్ గౌడ్,నీలేష్, శంసు గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ పండుగ



నవతెలంగాణ - గట్టు

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహించను విద్యార్థులు ఆటపాటలు బొడ్డెమ్మతో విద్యార్థులు అనగా నిర్వహించారు అనంతరం బతకమ్మను నీటిలో అధ్యాపకులు విద్యార్థులు కలిసి వదిలారు కార్యక్రమంలోని కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూర్ మండల కేంద్రంలో శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ధరూర్ విద్యార్థులు ఈ సంబరాల భాగంగా కళాశాల నందు కోలాటం ఆటలు,బతుకమ్మ ఆటలతో ఉత్సాహంగా కాలేజీ నుండి బైపాస్ రోడ్డు వరకు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ హృదయ రాజు గారు కళాశాల సిబ్బంది సత్యనారాయణ రాజేశ్వర్ కాశీ విశ్వనాథ్ రవికుమార్ తులసి శ్రీనివాసులు లైబ్రేరియన్ రమేష్ వీరేష్ బీచుపల్లి జయన్న గుణశేఖర్ మద్దిలేటి హాజీ చిన్న నరసింహులు పాల్గొన్నారు.

విశ్వకర్మ రుణాలపై లబ్ధిదారులు కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ - మల్దకల్

జోగులంబా గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి విశ్వకర్మ రుణాలు బ్యాంకర్లు లబ్దిదారులకు సంబందించిన పలు సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ సంతోష్‌కి వినతి పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి డికె. స్నిగ్ధా రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ..లబ్దిదారులకు బ్యాంకులు అందించిన ఖచ్చితమైన మార్గదర్శకాలు లేనందున లబ్దిదారులకు పెద్దసమస్య గా మారిందన్నారు.సర్టిఫికెట్లు లబ్దిదారులకు అందించినప్పటికీ బ్యాంకు అధికారులు వాటిని ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు..లబ్దిదారులు ఎక్కువ ఉన్నందున శిక్షణ ట్రైనింగ్ సెంటర్లు పెంచాలని ,సెంటర్లు పెంచినట్లయితే శిక్షణ పొందేందుకు సులభంగా ఉంటుందని అన్నారు.ప్రస్తుతం ఉన్న సెంటర్లలో హైజినిక్ సౌకర్యాలు నిర్వహించడం లేదని ,శిక్షణ కోసం ఉపయోగించే యంత్రాలు నాసిరకంగా ఉన్నాయని త్నారు..ఈ పథకం కేంద్రం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నిధులతో ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు కావున సెంటర్లలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి ఫొటో లు పెట్టడం లేదన్నారు..శిక్షణ పూర్తీ అయినా తర్వాత ఎలాంటి ఎంక్వరి లేకుండా బ్యాంక్ అధికారులు లక్ష రూపాలయాలు ఇవ్వాలని కోరడం జరిగింది..ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కోకన్వీనర్ రామాంజనేయులు, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాస్, బిజెపి సీనియర్ నాయకులు శ్యామ్ రావ్, డబ్బిలేటి నరసింహ ,మాన పాడు అధ్యక్షుడు మురళి క్రిష్ణ,నరసింహులు గౌడ్ తదితరులు ఉన్నారు..

నూతన గృహప్రవేశ కార్యక్రమంలో గొంగళ్ళ రంజిత్ కుమార్



నవతెలంగాణ- మల్దకల్

మండలం మేకలసోం పల్లె కురువ చిన్న ఆంజనేయులు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్.ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు నాయకులు శ్రీనివాస్ యాదవ్ వెంకట్ రాములు,రాముడు,గోపాల్ రామంజి, ప్రేమ్ రాజ్ రంగస్వామి సుదర్శన్,దొడ్డన్న తదితరులు పాల్గొన్నారు.

అమ్మ వారి ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ -గట్టు



మండల కేంద్రంలోని శ్రీశ్రీ ఆలయంలో లోని మూడవరోజు నవరాత్రుల సందర్భంగా అంబా భవాని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి ఉదయం 5 గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. అమ్మవారికి ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. కార్యక్రమ ంలోని ఆలయ కమిటీ వారు మహిళలు పాల్గొన్నారు.

చంద్రఘంటాదేవి అలంకారంలో జోగులాంబ

నవతెలంగాణ- అలంపూర్



దసరా నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం అలంపూర్ పట్టణంలోని జోగు లాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాల్లో నిర్వహించిన ఆర్జిత సేవలైన ఉదయం సహస్రనా మార్చన, శ్రీ చక్ర నవ వరన అర్చన, త్రిశతి అర్చన, ఖడ్గమాల అర్చన, చండీ హెూమము నిర్వహించారు. సాయంత్రం రథోత్సవము, కొలువు పూజ, సుహాసిని, కుమారి పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాత్రికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చంద్రఘంటాదేవి అలంకరణ..........

బ్రహ్మోత్సవాల్లో తొమ్మిది రోజులపాటు నిర్వహించే దేవి అలంకారాల్లో భాగంగా మూడవరోజు జోగులాంబ దేవి చంద్రఘంటాదేవి అలంకారంలో యాత్రికులకు దర్శనమిచ్చారు.

నవతెలంగాణ 5
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
ఆదివారం అక్టోబర్ 06, 2024 www.navatelangana.com

అడ్మిషన్ల గడువు పొడగింపు

నవతెలంగాణ-నారాయణపేట

డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 1, 2, 3 సంవత్సరంలో చేరేందుకు అక్టోబర్ 15 వరకు గడువు పొడిగించినట్లు చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లర్నర్ సపోర్ట్ సెంటర్ సమన్వయకర్త భాస్కర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి సంవత్సరంలో అడ్మిషన్ పొందాలనుకున్న విద్యార్థులు తప్పనిసరిగా లెర్నర్ సపోర్ట్ సెంటర్‌ని సంప్రదించగలరని కోరారు.

వ్యవసాయ చట్టాలపై న్యాయ విజ్ఞాన సదస్సు

నవతెలంగాణ-ఊట్కూర్



మండల పరిధిలోని కొల్లూర్ గ్రామంలో రైతు వేదిక భవనంలో శనివారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో వ్యవసాయ చట్టాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి నందిని, పారా లీగల్ వాలంటీర్‌లు ఎస్.హజమ్మ, కె.నారాయణ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు సమృద్ధి గ్రామస్తులు హన్మంతు, గోపాల్, నరసిములు, ఆశ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో వేధిస్తున్న సిబ్బంది కొరత

- ఇబ్బంది పడుతున్న ప్రజలు



నవతెలంగాణ-మరికల్

మండల తహసీల్దార్ కార్యలయంలో ముఖ్యమైన పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో ప్రజా సమస్యలు సకాలంలో పరిష్కారం కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో కీలకమైన డిప్యూటీ తహసీల్దార్, ఎంఆర్ఐ పోస్టులు నెలలు తరపడి ఖాళీగానే ఉన్నాయి. గత 6 నెలలనెలల క్రితం డీటీ డెలివర్ కోసమని సెలవుపై వెళ్లారు.అప్పటి నుండి ఆ పోస్టు ఖాళీగానే ఉంది. ఎంఆర్ఐగా పనిచేస్తున్న శ్రీశైలం గత కొద్ది రోజుల క్రితం విధుల పట్ల నిర్లక్ష్యం వహించడంతో సస్పెండ్ కావడం జరిగింది.ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో విచారించాల్సిన అధికారులు, తగినంతమంది లేక పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ వచ్చాక వీఆర్‌వోలు ఉండడం లేదు. వారిని వివిధ శాఖలలో సర్దుబాటు చేయడంతో వీఆర్వోలు ఇతర ప్రదేశాలకు వెళ్లారు. ఇప్పుడు ఉన్న సిబ్బందిలో కూడా కొన్ని పోస్టులు ఖాళీ ఉండటంతో విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు పనిభారంలో తలమునకలై ఉన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-క్రిష్ణా

మండల పరిధిలోని తంగడిగి గ్రామంలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తంగడిగి గ్రామ యువక సేవాసంఘం సభ్యులు తెలిపారు. ఆదివారం గ్రామంలోని వీరాంజనేయ దేవస్థానం ఆవరణంలో మీనాక్షి నేత్రాలయ ఆస్పత్రి యాదగిరి డాక్టర్ ప్రదీప్, ఎస్.రెడ్డి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. గ్రామంలో పేద ప్రజలు దృష్టి లోపము ఉన్న ప్రజలు ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారన్నారు. అదేవిధంగా జనరల్ వైద్య పరీక్షలను చేయబడుతుందని, ఉచిత మందుల పంపిణీ చేసున్నట్లు పేర్కొన్నారు. అధిక కంటి లోపం ఉన్న ఆపరేషన్‌కు అర్హత పొందిన వారికి ఉచిత ఆపరేషన్ చేయబడుతుందన్నారు. కార్యక్రమానికి తంగడిగి గ్రామస్తులే కాక చుట్టుపక్కల గ్రామస్తులందరూ ఈ యొక్క సదాఅవకాశాన్ని వినియోగించుకోవాలని గ్రామ యువక మండలి కోరారు.

ఆగిపోయిన రోడ్డు పనులు ప్రారంభించాలని ఎంపీకి వినతిపత్రం సమర్పణ



నవతెలంగాణ-నారాయణపేట

గుంతలుగా మారిన కోయిలకొండ నుండి అప్పక్‌పల్లి వరకు ఆగిపోయిన రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని కోటకొండ గ్రామంలో మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణకు సీపీఎంఎల్ (మాస్ లైన్) పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో శనివారం మెమోరండం సమర్పించారు. పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని, వర్షాల వల్ల రోడ్డు మొత్తం గుంతలుగా మారి ఆటోలకు, ద్విచక్ర వాహనదారులకు, ప్రయాణికులకు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇదివరకే లెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకపోయినా పనులు మాత్రం ప్రారంభం కావడం లేదు. కాంట్రాక్టర్‌ను అడిగితే నాకు బిల్లులు రాలేదు కాబట్టి పనులను ఆపడం జరిగిందని సమాధానం ఇస్తున్నారు. బిల్లులు మంజూరు చేసి రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. పనులను వెంటనే ప్రారంభించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఎంఎల్ (మాస్ లైన్) డివిజన్ నాయకులు వెంకట్రాములు, గ్రామ కార్యదర్శి ఎదిరింటీ నర్సిములు, అశోక్, హనుమంతు, బి.రాజు, ఎల్లప్ప, వెంకటప్ప, రాజు, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

చంద్రఘంట దేవిగా అమ్మవారు

నవతెలంగాణ-ఊట్కూర్

నవరాత్రుల్లో భాగంగా మండలం బిజ్వార్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ అంబాత్రయ క్షేత్రంలో శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరశ్రీ స్వామీజీ ఆధ్వర్యంలో తొమ్మిది రోజులు 108 అఖండ జ్యోతులు, 74 రకాల హారతులు, బ్రహ్మ ముహూర్తంలో దేవి అష్టోత్తర శతనామ కళాశభిషేకలు జరుగుతాయి. మూడవరోజు శనివారం అమ్మవారు చంద్రఘంట దేవిగా భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. అనంతరం శతాచండి హోమం, లక్ష కుమాలర్చన నిర్వహించారు. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, రాష్ట్రాల నుండి వందలాదిమంది భక్తులు వచ్చి భవాని మాత మాలదరణ ధరించారు.

అన్నపూర్ణాదేవిగా అమ్మవారు

నవతెలంగాణ-మరికల్

మండల కేంద్రంలో పాత కుర్వ గేరి శివాలయం శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి, శ్రీ ఆంజనేయ దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. శనివారం అమ్మవారు అన్నపూర్ణాదేవి (గంధం రంగు చీరలో) అవతారంలో ప్రజలకు దర్శనమిచ్చారు. అమ్మవారికి ఉదయం గొబ్బురు గౌరమ్మ, వీరేష్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు జంగం వినోద్, మరికల్ వీరశైవ లింగాయత్ గౌరవ అధ్యక్షులు బసప్ప, అధ్యక్షులు లకాకుల తిప్పన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ శివకుమార్, మాజీ ఎంపీపీ శశికళ, వీర శైవ లింగాయత్ సభ్యులు శరణప్ప, వీరభద్రప్ప, వీర బసంత్, గొబ్బురు జగదీష్, అయ్యప్ప, శెట్టి వీరప్ప, అరుణ్ కుమార్, భద్రప్ప, భారతి, జయశ్రీ, జయంతి, శివజ్యోతి, శైలజ, యువక మండలి అధ్యక్షులు పి.రవి కిరణ్, ప్రధాన కార్యదర్శి కే.రాఘవేందర్, ఉపాధ్యక్షులు కె.రవి ఉన్నారు.

గాయత్రీ దేవి అలంకరణలో వాసవి మాత

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న 54వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం వాసవి మాత గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వందలాది మంది భక్తులు నిత్య పూజలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు బీళ్ళ కంటి హరిబాబు ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ నేతృత్వంలో విశేష పూజా కార్యక్రమాలు సామూహిక కుంకు మార్చన డోలోత్సవం నిర్వహించారు. అనంతరం పాలాభిషేకం చేపట్టారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ కళ్యాణోత్సవం భక్తులను అలరించింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు పట్టణ ఆర్యవైశ్యులు ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

నవతెలంగాణ-ఊట్కూర్



మండల కేంద్రమైన ఉట్కూర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సౌభాగ్య లక్ష్మి ఆదేశాల మేరకు 'అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని చేంజ్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 60సంవత్సరాలు దాటిన వయవృద్ధులకు పరీక్షలు నిర్వహించి వారికి ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీలత, ఆరోగ్య విస్తరణ అధికారి విజయకుమార్, ఆరోగ్య పర్యవేక్షకులు నరసింహులు, ఆరోగ్య కార్యకర్త శైలజ, ఫార్మసిస్ట్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పేటలో సీఎం కార్యదర్శి పర్యటన

నవతెలంగాణ-నారాయణపేట



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కార్యదర్శి కే.మాణిక రాజ్ శనివారం జిల్లా కేంద్రంలో విస్తృతంగా పర్యటించారు. పేట మండల పరిధిలోని అప్పంపల్లి గ్రామ సమీపాన గల నూతన మెడికల్ కళాశాల భవనం వద్ద ఆయనకు కలెక్టర్ సిక్తా పట్నాయక్, ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల, ఆర్డీఓ మధుమోహన్ పుష్పగుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఆయన కలెక్టర్‌తో కలిసి మెడికల్ కళాశాలలోని కళాశాల కౌన్సిల్ హాల్, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, అసోసియేటెడ్ ప్రొఫెసర్ గదులను పరిశీలించారు. మెడికల్ కళాశాల ఆవరణలోని ఖాళీ స్థలాన్ని కూడా చూశారు. కళాశాలలో ఇంతవరకు వచ్చిన అడ్మిషన్లు, హాస్టల్, విద్యార్థులకు భోజన వసతి ఎక్కడ ఏర్పాటు చేస్తారని అడగడంతో స్పందించిన కలెక్టర్ మెడికల్ విద్యార్థులకు నారాయణపేటలో హాస్టల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, అక్కడి నుంచి విద్యార్థులు మెడికల్ కళాశాలకు వచ్చేందుకు బస్సు సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. మెడికల్ విద్యార్థులు హాస్టల్లోనే అల్పాహారం, రాత్రి భోజనం చేస్తారని, కళాశాలలో కేవలం మధ్యాహ్నం భోజనం మాత్రమే చేస్తారని వైద్యశాఖ అధికారులు సీఎం కార్యదర్శికి తెలిపారు. కళాశాలలో మిగిలిపోయిన లిఫ్ట్, ఇతర పనులను వెంటనే పూర్తి చేయాలని టీఎస్ ఎంఐడీసీ అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్‌తో కలిసి నారాయణపేట పట్టణంలోని ఎస్సీ వసతి గృహంలో గల డీఎస్సీ అభ్యర్థుల ధ్రువపత్రాలు వెరిఫికేషన్ సెంటర్ ను తనిఖీ చేశారు. సెంటర్‌లో డీఎస్సీ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన కేంద్రాలకు వెళ్లి ధ్రువపత్రాల పరిశీలన ఎలా చేస్తున్నారని, ధ్రువ పత్రాల పరిశీలనకు ఇంకా ఎంతమంది అభ్యర్థులు రావాల్సి ఉందని అడిగి తెలుసుకున్నారు. ధ్రువ పత్రాల పరిశీలన పారదర్శకంగా చేయాలని సూచించారు. తర్వాత ఆయన జిల్లా కేంద్రంలోని పైలట్ వార్డు15ను సందర్శించి డిజిటల్ కుటుంబ సర్వే ఎలా చేస్తున్నారని, వార్డులో ఎన్ని నివాసాల సర్వే జరుగుతోందని అడిగి తెలుసుకున్నారు. మొత్తం 242 నివాసాలకు గాను దాదాపు సర్వే 90శాతం పూర్తయిందని మున్సిపల్ కమిషనర్ సునీత తెలిపారు. కొత్తగా 60 కుటుంబాల పేర్లను నమోదు చేయడం జరిగిందని, రోడ్డు విస్తరణలో 24 ఇంటి నంబర్లు డిలీట్ అయ్యాయని, దాదాపు 142మంది ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారని, 66మంది చనిపోయారని వివరించారు. కొత్త కుటుంబాల నమోదు ఎలా చేస్తున్నారని ప్రశ్నించగా గతంలో ఉమ్మడి కుటుంబాలలో ఉన్న వాళ్ళు ఇప్పుడు కొత్తగా తమ పేర్లు నమోదు చేసుకుంటున్నారని కమిషనర్ తెలిపారు. అయితే ఫార్మాట్‌తో ఎలాంటి సమస్య లేదు కదా అని సీఎం కార్యదర్శి ప్రశ్నించగా, ఏమి లేవని సర్వే సిబ్బంది తెలిపారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిని తనిఖీ చేశారు. ఆస్పత్రిలో అవుట్ పేషెంట్ ఆన్‌లైన్ నమోదు, ఫార్మసీలో ఈ ఔషధి నమోదును పరిశీలించారు. ఆస్పత్రిలో లేని మందులను ఎందుకు బయటికి రాసి పంపించారని అక్కడి సిబ్బందిని ఆయన నిలదీశారు. రోగులు నమోదు చేసుకున్న వివరాలు తర్వాత కూడా అందుబాటులో ఉంటాయా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె.సౌభాగ్య లక్ష్మి, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లికార్జున్, మెడికల్ కళాశాల వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

గరీబోడి ఆపిల్ 'సీతాఫలం'



నవతెలంగాణ-నారాయణపేట

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నూతనంగా ఏర్పడిన 33వ జిల్లా నారాయణపేట. వలసలకు కేరాఫ్ నారాయణపేట జిల్లా. ఈ జిల్లాలోని ప్రజలు నాటి నుండి నేటి వరకు బతుకుదెరువు కోసం మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాలకు వెళ్లి జీవనోపాధి కొనసాగిస్తున్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి ఈ జిల్లా వాసులది ముఖ్యమంత్రులు, మంత్రులు ఎంతమంది మారినను ఈ జిల్లా వాసుల పరిస్థితి చెప్పలేనిది. సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో ఈ పేట జిల్లా వాసులకు (కూలీలకు) కొంత జీవనోపాధి కలుగుతుంది. వివరాల్లోకి వెళితే పేటా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తమకు అనుకూలంగా ఉన్న గుట్టలలోకి, పొలంలోకి వెళ్లి సీతాఫలాల చెట్లు ఉండటంతో సీతాఫలాల కాయలను చెట్లనుండి తీసుకువచ్చి రెండు లేక మూడు రోజులు ఇళ్లలో సీతాఫలాకాయలకు గాలి తగల నట్టు దాచి (మాగబెట్టి) తర్వాత సీతాఫలాలను అమ్మడానికి నారాయణపేట జిల్లా కేంద్రానికి తీసుకొని వస్తారు. జిల్లా కేంద్రంలో కొందరు వీధులలో తిరిగి అమ్ము కుంటారు. సీతాఫలాలు ధనికులే కాదు గరీబోలు కూడా కొంటారు. సీజనల్ ఫలాలు తప్పకుండా తినాలని ప్రతి ఒక్కరు ఈ సీతాఫలాల ను సంతోషంతో ఇష్టంతో కొంటారు. ధనికా బీద తేడా లేకుండా కొంటారు. ఈ సీతాఫలాలు అమ్మడంతో రోజుకు రెండు వందల నుండి నుండి నాలుగు వందల రూపాయల వరకు వస్తాయని వివిధ గ్రామ కూలీలు తెలిపారు. కాయలు తీసుకురాడానికి గుట్ట లకు వెళ్లిన రోజు కూలి దొరకదని ఆవేదన వ్యక్తం చేస్తుంటారు. సీతాఫలాల వలన చాలా పోషకాలు దొరుకుతాయని డాక్టర్లు తెలు పుతుంటారు. ఈ రెండు నెలలు తమకు ఇంటి దగ్గరే ఉండి జీవనో పాధి దొరుకుతుందని సంతోషం వ్యక్తం చేస్తుంటారు. కొన్ని సందర్భాల లో గుట్టలకు వెళ్లిన సమయాలలో విష సర్పాలకు గురైన సందర్భాలు ఉన్నా యంటున్నారు. కాబట్టి కాయలు తెచ్చే సమయంలో జాగ్రత్తలు పాటిస్తామని తెలుపుతున్నారు. ప్రభుత్వాలు మారిన కష్టజీవుల బతుకులు మారేది ఎన్నడూ అని కూలీల రోదన. కొందరు ఈ యొక్క సీతాఫలాలను హైదరాబాద్, ఇతర రాష్ట్రాలకు వ్యాపారస్తులు అమ్ముకొని సొమ్ము చేసుకుంటారు.

'గడ్డం వెంకట స్వామి (కాకా) సేవలు చిరస్మరణీయం'



నవతెలంగాణ-నారాయణపేట

గడ్డం వెంకటస్వామి (కాకా) 95వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ప్రజావాణి హాలులో శనివారం అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్‌తో పాటు వివిధ శాఖల అధికారులు గడ్డం వెంకటస్వామి (కాకా) చిత్రా పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్(రెవెన్యూ) అశోక్ కుమార్ మాట్లాడుతూ పార్లమెంటు సభ్యులు, కేంద్ర, రాష్ట్ర, మంత్రిగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేగా గడ్డం వెంకటస్వామి (కాకా) పేద, బడుగు బలహీనర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సేవలందించారన్నారు. కార్యక్రమంలో డీపీఆర్ఓ ఎం.ఏ.రషీద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఖలీల్, కలెక్టరేట్ ఏవో జయసుధ, సూపరింటెండెంట్, కళాజాత బృందం తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా డీఎస్పీ ఎన్.లింగయ్య గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ నిరుపేదల పక్షపాతిగా ప్రజల ఆరాధ్య దైవంగా నిలిచిన మహనీయుడు, రాజకీయాల కన్నా సమాజ శ్రేయస్సుకు ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి ఉన్నత భావాలు కలిగిన మహా మనిషి కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి అన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ నరసింహ, డీపీఓ సూపరింటెండెంట్ శంకర్ లాల్, ఆర్ఎస్ఐ శివశంకర్, డీపీఓ డీసీఆర్బీ స్టాఫ్, ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబరాలు





నవతెలంగాణ-నారాయణపేట

జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి జూనియర్ కళాశాలలో శనివారం ఘనంగా బతుకమ్మ సంబరాలు కళాశాల విద్యార్థిని విద్యార్థులు నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగించడం లో మనమందరం ముందుండాలని కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ అన్నారు. కళాశాల విద్యార్థిని విద్యార్థులు తెలంగాణ ప్రకృతికి సంబంధించిన పాటలకు నృత్యాలు చేసి అలరించారు. స్వయంగా రకరకాల పూలతో బతుకమ్మలను తయారు చేశారు. ఉత్తమ బతుకమ్మలకు మొదటి, ద్వితీయ బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మరికల్ : మండల కేంద్రంలోని శ్రీ మణికంఠ జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల పూలతో బతుకమ్మను అందంగా తయారు చేసుకోని కళాశాల ఆవరణలో బతుకమ్మలను పేర్చి ఆట, పాటలతో బతుకమ్మ పండుగ అంటే తెలంగాణ సాంప్రదాయ సాంస్కృతిని గుర్తుచేసే పండుగగా విద్యార్థులకు ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు వివరించారు. బతుకమ్మ పండుగ గొప్పదనం గురించి తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ ముస్తఫా(తఖి) ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఊరుకొండ : ఆనాది నుండి ఆడపడుచుల బతుకులపై కొనసాగుతూ వస్తున్న ఆడపడుచుల బతుకు పండుగ బతుకమ్మ పండుగని.. విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటలు సంస్కృతి సాంప్రదాయాలు అలవర్చుకోవాలని శ్రీ వేంకట బాల్ రామయ్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ సామల బాలరాజు అన్నారు. మండల కేంద్రంలోని పాటు శ్రీ వేంకట బాల్ రామయ్య ఉన్నత పాఠశాలలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు బతుకమ్మ సంబరాలను తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా జరుపుకున్నారు. బతుకమ్మ సంబరాల్లో భాగంగా విద్యార్థిని విద్యార్థులు తంగేడు పూలు, బతుకమ్మ పూత, గడ్డి పూలు, గునుగు పూలు, బంతిపూలు, గులాబీలు, చామంతులు మొదలగు పూలతో శోభాయమానంగా అలంకరించిన బతుకమ్మలతో బొడ్డెమ్మలు వేసి పలువురిని ఆకటుకున్నారు. ఈ సందర్భంగా సామల బాల్‌రాజు మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్ననాటి నుండి మన తెలంగాణ సాంప్రదాయాలు, మన సంస్కృతి, మన అలవాట్లు అలవర్చుకోవాలని.. విద్యతో పాటు ప్రతి రంగంలో విద్యార్థులు ముందు ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జార్జ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు పాల్గొన్నారు.

తెలకపల్లి : మండల కేంద్రంలో, పరిసర గ్రామాలలో శనివారం మూడోరోజు బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. మండల కేంద్రంలోని సిఎల్ఆర్ విద్యాసంస్థలో విద్యాసంస్థ కరస్పాండెంట్ వి.రాజ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తీరొక్క పూలతో బతుకమ్మను తయారుచేసి ఆటపాటలతో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని అంగన్వాడీ కేంద్రాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ వి.రాజ మహేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ ఎం.ప్రకాష్ రెడ్డి, ఎస్.సందీప్ కుమార్, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



టీఎస్ ఆర్టీసీలో 3035 ఉద్యోగ నోటిఫికేషన్ వేయాలని ఆర్డీవోకు వినతి

నవతెలంగాణ-కందనూలు

టీఎస్ ఆర్టీసీలో గత 12 ఏళ్ల నుంచి ఉద్యోగ నోటిఫికేషన్ లేక నిరుద్యోగ యువత యువతీ నిరుత్సాహానికి గురవుతున్నారని అలాగే కొందరికి వయోభారం మించి నిరుద్యోగులు ఆందో ళనకు గురవుతున్నారని వెంటనే టీఎస్ ఆర్టీసీలో 3035 ఉద్యోగ నోటిఫికేషన్ వేయాలని కోరుతూ శనివారం దళిత హక్కుల పోరాట సమితి, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆర్డీఓ సురేష్‌కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భం గా డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే టి ఎస్ ఆర్ టి సి లో ఉద్యోగ నోటిఫికేషన్ వేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కొత్తగా 200 బస్సులను ప్రభుత్వం కొనుగోలు చేసింది కానీ వాటికి సరిపడా సిబ్బంది లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. రద్దీ ఎక్కువగా ఉండి సరైన సమయంలో ప్రయాణికులు గమ్యానికి చేరుకోలేక అనేక అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వానికి నిరుద్యోగుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న అలాగే ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు తక్షణం టిఎస్‌ఆర్టిసిలో ఉద్యోగ నోటిఫికేషన్ వేసి 30 35 ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఈ ఉద్యోగాలను నింపాలని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొల్లం మహేష్, దుస్స శివకుమార్, బహుగుణ, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి నియోజకవర్గంలో రేపు మంత్రి పొంగులేటి పర్యటన

నవతెలంగాణ-కల్వకుర్తి

కల్వకుర్తి నియోజకవర్గంలో రేపు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటిస్తారని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు కడ్తాల్ మండల కేంద్రంలో జరిగే వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో మంత్రి పాల్గొంటారు. అనంతరం వెల్దండ, కల్వకుర్తి మండలాలలో జరిగే వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో మంత్రి పాల్గొంటారని తెలిపారు. మంత్రి పొంగులేటి పర్యటనలు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు.

'వార్డు అభివృద్ధి కోసం సొంత నిధులు'

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 13వ వార్డులో ఆంజనేయస్వామి ఆలయం ఎదుట ఐమాక్స్ లైట్లు వెలగకపోవడంతో 13వ కౌన్సిలర్ మేకల శిరీష కిరణ్ తన సొంత నిధులతో విద్యుత్ వైర్లు తెప్పించి ఆకాశ దీపాలు వెలిగే విధంగా చర్యలు తీసుకోవడంతో కాలినివాసులు ఆంజనేయస్వామి కమిటీ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు వార్డులో ఎలాంటి సమస్య వచ్చినా తక్షణమే స్పందించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి పనులు చేస్తున్నామన్నారు. అదేవిధంగా తాగునీటి సమస్య డ్రైనేజ్ సమస్య గాని కాలనిలో ఎలాంటి సమస్యలు ఉన్న తక్షణమే స్పందించి ఎప్పటికప్పుడు పూర్తి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

బిజినేపల్లి : మండల కేంద్రంలోని కప్పిండ్ల చెన్నయ్య అకాల మరణం చెందారు. విషయాన్ని తెలుసుకున్న మాజీ మండల రైతు సమితి అధ్యక్షులు నెలికంటి మహేశ్వర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చీర్లం బాలస్వామి, సాయి ప్రశాంత్, మహమ్మద్ రిజ్వాన్, అంజి, ఆనంద్ పాల్గొన్నారు.

'పేద ప్రజలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం '

నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండలంలోని జటప్రోలు గ్రామంలో మహాలక్ష్మి పథకం కింద రూ.500 కు గ్యాస్ సిలిండర్ లబ్దిదారులకు పత్రాలను శనివారం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ కార్యదర్శి కౌసర్ సుల్తానా, గ్రామ నాయకులు అందించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు తోడ్పాటుగా 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించి కాలుష్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతోనే ఈ పథకాన్ని ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందని ప్రతి పేద కుటుంబానికి అండగా రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేస్తుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భీమ్ రెడ్డి, ఏదుల బొజ్జన్న, నరేందర్, గోపాల , రామన్ గౌడ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బాలికల హాస్టల్‌ను మండలానికి తీసుకురావాలి

నవతెలంగాణ-తాడూర్

మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల హాస్టల్ తాడూరు మండలానికి తిరిగి తీసుకురావాలని మండల తహసీల్దార్ కిరణ్మయికి ఏఐటీసీయు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ మాట్లాడుతూ మండల కేంద్రానికి మహాత్మ జ్యోతిరావుపూలే బాలికల వసతి గృహం గత ప్రభుత్వంలో తెలంగాణ వ్యాప్తంగా 119 నియోజకవర్గాల గాను మహాత్మ జ్యోతిరావు పూలే హాస్టల్స్ మంజూరైనా, అదేవిధంగా నాగర్‌కర్నూల్ తాలూకా సంబంధించిన మహాత్మ జ్యోతిరావు పూలే హాస్టల్ తాడూరు మండలానికి వరకు మంజూరైంది. కానీ గత ప్రభుత్వ ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రభుత్వ స్థలాన్ని గుర్తించగా హాస్టల్‌కు ఇవ్వకపోవడంతో తెలకపల్లి మండలానికి తరలించారు. ఇప్పటికె మండలం వెనుకబడిన మండలంగా గుర్తింపు పొందినది విద్యకు దూరమైనందున డ్రాపోర్స్ ఎక్కువ శాతం నమోదు కావడంతో మండలానికి హాస్టల్లో మంజూరు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మండల కేంద్రమైన కొమ్ము గుట్ట దగ్గర ప్రభుత్వ భూమి కబ్జాదారులు కబ్జా చేస్తుంటే చూద్దాం చూస్తున్నారు. ప్రభుత్వ గైరాన్ భూములు ప్రైవేటు వ్యక్తులు కనుగోలు చేసి పామాదులు విలాసం ఎంత నా జీవితానాల కోసం ఉపయోగించుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, కొమ్ము గుట్ట దగ్గర ప్రభుత్వ భూమిని రెవెన్యూ సిబ్బంది, కిలాసర్ ద్వారా చేసుకుని కొలిచి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల హాస్టల్‌ను మండల కేంద్రంలో శాశ్వత భవనం నిర్మించాలని వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి చినపాక శ్రీనివాసులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శనేశ్వర స్వామికి పూజలు

నవతెలంగాణ-బిజినేపల్లి



మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో అశ్వియుజ మాసం తదియ శనివారం శ్రీసార్థాసప్త జేష్ఠమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ శనివారం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేకంగా అష్టోత్తర నామాలతో తిలతైల అభిషేక పూజలు చేశారన్నారు. బ్రహ్మ సూత్రం గల పరమ శివుని దర్శనం చేయడం పుణ్యఫలితమన్నారు. భక్తుల శనిగ్రహ జన్మరీత్యా గోచార రీత్యా ఉన్న గ్రహదోష పరిహారానికి, శాంతి కొరకు శనేశ్వర స్వామినీ నువ్వులనూనె, జిల్లేడుపూలు,జమ్మి,జిల్లేడు ఆకులతో ఈరోజు స్వామి వారిని పూజించారన్నారు. అనంతరం బ్రహ్మ సూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గణపతి, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వి.గోపాలరావు, ఆలయ కమిటీ సభ్యులు, వీరశేకర్, ప్రభాకర్, పుల్లయ్య, ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు పాల్గొన్నారు.